జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ గురువారం 28 మే 2026 సంపుటి : 01 సంచిక :154 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### పుట్టపర్తి యుద్ధ విమానాల ప్రాజెక్టులో

# మూడు సంస్థల భాగస్వామ్యం

- టాటా, ఎల్అండ్‌టీ, భారత్ ఫోర్జ్
- పుట్టపర్తి యుద్ధ విమానాల ప్రాజెక్టులో భాగస్వామ్యం కోసం తుది జాబితా సిద్ధం
- రూ. 9,000 కోట్ల మేర పెట్టుబడి అవకాశం
- తుది నిర్ణయం తీసుకోనున్న కేంద్ర ప్రభుత్వం



**అమరావతి**

రాయలసీమ రత్నాల గని నుంచి ఒక రక్షణ కవచంగా రూపుదిద్దుకుంటోంది. భారతదేశ రక్షణ సామర్థ్యంలో ఒక సరికొత్త ఆయుధంగా అవతరించడానికి ఇది సిద్ధంగా ఉంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ఐదో తరం(ఫిఫ్త్ జనరేషన్) ఎడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల (ఆమ్కా) తయారీ ప్రాజెక్టులో భాగస్వామిగా చేరడానికి టాటా, ఎల్అండ్‌టీ లేదా భారత్ ఫోర్జ్ అనే మూడు సంస్థలలో ఒకటి సిద్ధంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం తన తుది సమీక్ష అనంతరం ఎంపిక చేసే సంస్థ, ఈ ప్రాజెక్టులో సుమారు రూ.9,000 కోట్లు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అనుబంధ సంస్థ అయిన 'ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' ప్రస్తుతం ఈ ప్రాజెక్టు - మిగతా3లో



## రక్షణ రంగంలో కీలక ముందడుగు

- స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు రేసులో 3 ప్రైవేట్ దిగ్గజాలు!
- 2027 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఖరారు
- మొదటి ప్రోటోటైప్ విమానం 2028 నుంచి 2032 మధ్య తొలిసారి గాల్లోకి ఎగిరే అవకాశం



## వినియోగదారుల వద్దకే

# పంట ఉత్పత్తులు

- 90 నియోజకవర్గాల్లో రైతు బజార్లు : సీఎం చంద్రబాబు
- ఎల్‌నినో ప్రభావం అంచనా వేస్తూ పంటల సాగు చేయాలి
- రైతులు నష్టపోకుండా మద్ధతు ధర లభించేలా చూడాలి
- వ్యవసాయం, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై సమీక్ష

**అమరావతి**

రైతులు పండించిన ఉత్పత్తులు నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా ఫార్మ్ టూ హోమ్ విధానం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు నేరుగా వినియోగదారుకు చేర్చేలా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సహా తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేరేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని అన్నారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో వ్యవసాయం, ఇతర అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలో 6 మిషన్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో



## ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి
- తమిళనాడుకు మౌలిక, సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- 'సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్' (సీఏబీఎస్) ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

## 'ఈ స్కామ్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలి'

- సీబీఎస్ఈ (ఓఎస్ఎం) వివాదంపై రాహుల్ గాంధీ ఫైర్
- ఇటీవలే రిలీజైన సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాలు
- కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతిపై తీవ్ర ఆందోళనలు
- ఈ విధానం కారణంగా తమ ఆన్సర్ షీట్లు తారుమారయ్యాయన్న కొందరు స్టూడెంట్స్



## మెగా డీఎస్సీపై

# దుష్ప్రచారం

- క్రిమినల్ కేసులు తప్పవన్న విద్యాశాఖ
- 15,941 పోస్టుల భర్తీ పారదర్శకం
- అసత్య ప్రచారాలపై పరువు నష్టం నోటీసులు
- ప్రశ్నాపత్రం లీక్ అయిందనడం అబద్ధమని, పూర్తి మెరిట్ జాబితాలు విడుదల చేశామన్న విద్యాశాఖ







## అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

- గిరిజనులకు మాత్రం మినహాయింపు
- అసోంలో యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) బిల్లుకు ఆమోదం
- ఇది ఓ రాజకీయ అజెండా అని కాంగ్రెస్ విమర్శ

### తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం

# అన్నీ అద్భుతాలే

- పసుపు జెండా చూస్తే ధైర్యం, నమ్మకం, భరోసా కలుగుతుంది
- తెలుగుదేశంపై ప్రజల అభిమానం, ఆదరణ శాశ్వతం
- తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ
- మహానాడు-2026 అట్టహాసంగా ప్రారంభం
- టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు
- పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యుల నివాళులు



**అమరావతి**

మహానాడు అంటే కార్యకర్తల పండుగ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "వర్చువల్ వల్ల వాహనాల జోష్ తగ్గిందే కానీ మీలో జోష్ తగ్గలేదు. క్లస్టర్ల నుంచి లక్షలాది మంది పాల్గొన్నారు. మారింది మీటింగ్ విధానమే, మహానాడు విధానాలు కాదు. మహానాడు అన్ని అంశాలపై చర్చించుకుందాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను పరిచయం చేసింది టీడీపీ' అని వెల్లడించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్తానం అన్నీ అద్భుతాలేనని చంద్రబాబు అన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం అని, పసుపు జెండా చూస్తే ధైర్యం, నమ్మకం, భరోసా కలుగుతుందన్నారు. తెలుగుదేశంపై ప్రజల అభిమానం, ఆదరణ శాశ్వతమన్నారు. నిరంతరం ప్రజాస్వామ్యం కోసం ఎన్నో పోరాటాలు - మిగతా3లో

## గురువారం సిద్ధరామయ్య రాజీనామా!

- మే30న కర్ణాటక కొత్త సీఎం ప్రమాణ స్వీకారం?
- గురువారం గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య
- రాజీనామా చేసేందుకేనా?



## సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

- ఈ అంశంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేయాలన్న అమిత్ షా
- సరిహద్దు జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం
- పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలి



# రక్షణ రంగంలో కీలక ముందడుగు

భారత వాయుసేన సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ఐదో తరం స్వదేశీ స్టెల్త్ యుద్ధ విమానం అమ్కా అభివృద్ధిలో కీలక అడుగు పడింది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ జారీ చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వ రంగానికే పరిమితమైన యుద్ధ విమానాల తయారీని, మోదీ ప్రభుత్వం తొలిసారిగా ప్రైవేట్ రంగానికి అప్పగించబోతోంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ను పక్కన పెట్టి ప్రైవేట్ రంగానికి కేంద్రం పెద్దపీట వేసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన 15 వేల కోట్ల విలువైన ఈ మెగా ప్రాజెక్ట్ రేసులో మూడు ప్రైవేట్ దిగ్గజాలు నిలిచాయి.

శత్రువుల రాడార్లకు చిక్కకుండా దాడి చేయగల అత్యంత అధునాతన స్టెల్త్ యుద్ధ విమానాన్ని సొంతంగా తయారుచేసుకునేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు దేశంలో తేజస్ వంటి ఫైటర్ జెట్లను ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మాత్రమే తయారు చేస్తూ వచ్చింది. కానీ, అమ్కా ప్రాజెక్ట్ నుంచి నూూను పక్కన పెట్టి, ప్రైవేట్ రంగానికి రక్షణ శాఖ పెద్దపీట వేసింది. మొత్తం 7 కంపెనీలు పోటీ పడగా, సాంకేతిక పరిశీలన అనంతరం మూడు ప్రైవేట్ సంస్థలను ప్రభుత్వం షార్ట్‌లిస్ట్ చేసింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్ అండ్ టీ – బెల్ కన్సార్టియం, భారత్ ఫోర్జ్ – బిఇఎమ్ఎల్ కూటమి ఇందులో ఉన్నాయి. ఈ మూడు సంస్థలకు రక్షణ శాఖ టెండర్ పత్రాలను అందించింది. రాబోయే 2–3 నెలల్లో ఇవి తమ తుది బిడ్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. 2027 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఎవరికి దక్కుతుందనేది ఖరారు కానుంది. ఈ ఐదో తరం యుద్ధ విమానంలో రెండు ఇంజన్లు ఉంటాయి. ఇది సింగిల్ సీటర్. అంతర్గతంగా 1500 కిలోలు, బాహ్యంగా 5,500 కిలోల ఆయుధాలను ఇది మోసుకెళ్లగలదు. ఇంధన సామర్థ్యం 6,500 కిలోలు. 55,000 అడుగుల ఎత్తులో ఇది ప్రయాణించగలదు.



**ఆంధ్రప్రదేశ్‌కు భారీ పారిశ్రామిక ప్రాధాన్యం**

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పారిశ్రామిక ప్రాధాన్యం దక్కబోతోంది. టెండర్ గెలుచుకున్న ప్రైవేట్ భాగస్వామి ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో కొత్తగా ఏర్పాటు చేయబోయే 650 ఎకరాల గ్రీన్‌ఫీల్డ్ ఫెసిలిటీలో ఈ యుద్ధ విమానాల నమూనాలను తయారు చేయాల్సి ఉంటుంది. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు 15 వేల కోట్లతో ఈ ప్రాజెక్ట్ నడుస్తుంది. ఐ=ఐూ పరిధిలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పర్యవేక్షణలో ప్రైవేట్ సంస్థ 5 అధునాతన యుద్ధ విమాన నమూనాలను, ఒక స్ట్రక్చరల్ టెస్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఇక్కడే నిర్మిస్తుంది.

**భారత వైమానిక దళానికి వెన్నుముక**

అమ్కా అనేది కేవలం ఒక యుద్ధ విమానం కాదు, భారత వైమానిక దళానికి వెన్నుముక కాబోయే అస్త్రం. శత్రువుల రాడార్ల కళ్లు కప్పి లోపలికి దూసుకెళ్లేలా దీనికి ప్రత్యేక 'స్టెల్త్ కోటింగ్, ఆయుధాలు లోపలే దాగి ఉండేలా అమరుస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో కేవలం అమెరికా, చైనా, రష్యా వద్ద మాత్రమే ఇటువంటి ఐదో తరం యుద్ధ విమానాలు ఉన్నాయి. ూవీజూూ విజయవంతమైతే, ఈ అగ్రరాజ్యాల సరసన భారత్ సగర్వంగా నిలబడుతుంది. విదేశాలపై ఆధారపడటం పూర్తిగా తగ్గుతుంది. ఐదో తరం యుద్ధ విమానాల తయారీ అత్యంత సంక్లిష్టమైనది. ఇందుకోసం సుదీర్ఘ సమయం పడుతుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం మొదటి ప్రోటోటైప్ విమానం 2028 నుంచి 2032 మధ్య తొలిసారి గాల్లోకి ఎగిరే అవకాశం ఉంది. అన్ని రకాల పరీక్షలు పూర్తి చేసుకుని, 2035 నాటికి ఇది భారత వైమానిక దళంలో పూర్తిస్థాయిలో చేరనుంది. ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని రక్షణ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దుల్లో చైనా, పాకిస్తాన్ సవాల్‌లను ఎదుర్కొనేందుకు, అలాగే రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధించేందుకు అమ్కా ప్రాజెక్ట్ భారత్‌కు ఒక గేమ్ ఛేంజర్ కాబోతోంది.

# ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్ బుధవారం ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. విజయ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రధానిని కలవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు కీలక విషయాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా 'మేకెదాటు డ్యామ్' ప్రాజెక్టు, తమిళ మత్స్యకారుల అరెస్టుల గురించి విజయ్ మోదీతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం, నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా అనైమంగళం రాగి శాసనాలను తిరిగి భారత్?కు తీసుకొచ్చినందుకు ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనితోపాటు తమిళనాడు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో సంప్రదాయకంగా రాష్ట్ర ప్రార్థన గీతం 'తమిళ తాయ్ వాళ్తు' పాడడం ఆనవాయితీగా వస్తోందని సీఎం విజయ్ ప్రధానికి వివరించారు. అయితే ఈ ఏడాది జనవరిలో కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఒక సర్క్యులర్ తర్వాత, ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గీతాన్ని ముందుగా పాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో ఎప్పటిలానే రాష్ట్ర ప్రార్థన గీతాన్ని పాడడానికి అనుమతిస్తూ తగిన వివరణ ఇవ్వాలని కేంద్ర హోంశాఖను ఆదేశించాలని విజయ్ ప్రధానిని కోరారు.



తమిళనాడులో 'సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్' (సీఏబీఎస్) ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని కూడా విజయ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, అలాగే సీఏబీఎస్ ఏర్పాటు చేయడంపై గత కొన్ని సంవత్సరాలుగా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ)తో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు.

కర్ణాటక డ్యామ్‌కు అనుమతి ఇవ్వొద్దు

కావేరీ నదిపై కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన 'మేకెదాటు డ్యామ్?' ప్రాజెక్టు గురించి కూడా ప్రధాని మోదీతో విజయ్? మాట్లాడారు. 'ఈ మేకెదాటు ప్రాజెక్టు కోసం భూమి పూజ చేస్తామని కర్ణాటక ఉపముఖ్యమంత్రి ప్రకటన చేశారు. కావేరీ నీటి వివాదాల ట్రిబ్యునల్? ఇచ్చిన తుది తీర్పునకు, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని విజయ్ పేర్కొన్నారు. కర్ణాటక తలపెట్టిన ప్రాజెక్టు వల్ల తమిళనాడు రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని ఆయన చెప్పారు. కావేరీ నదీ పరీవాహక ప్రాంతాలుగా ఉన్న తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అనుమతి లేకుండా ఈ మేకెదాటు ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖను, సెంట్రల్? వాటర్ కమిషన్?ను ఆదేశించాలని మోదీని విజయ్ కోరారు.

శ్రీలంక నౌకాదళం తమిళనాడు మత్స్యకారులను అరెస్టు చేయడం, వేధించడం లాంటి ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతుండడంపై సీఎం విజయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఈ 2026 సంవత్సరంలోనే ఇలాంటి అరెస్టులు 12 సార్లు జరిగాయన్నారు. ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక జైళ్లలోనే ఉన్నారని, అలాగే 266 ఫిషింగ్ బోట్లను శ్రీలంక స్వాధీనం చేసుకుందని ఆయన వివరించారు. మన మత్స్యకారులను, వారి బోట్లను వెంటనే విడుదల చేసేలా శ్రీలంక ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రధానిని కోరారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి విజయ్?, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. హస్తిన పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్? షాతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోనూ సమావేశమయ్యే అవకాశం ఉందని సమాచారం.

# అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

అసోం అసెంబ్లీ బుధవారం 'ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లు'ను ఆమోదించింది. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపాలని విపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. మతంతో సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలపై అందరికీ ఒకే రకమైన చట్టాలను తీసుకురావాలనే లక్ష్యంతో అసోం ప్రభుత్వం సోమవారం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా బహుభార్యత్వాన్ని నిషేధించాలని, సహజీవనం రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ బిల్లు అసోంలో నివసించే ఏ షెడ్యూల్ తెగలకు (ఎస్టీ)లకు వర్తించదు. యూసీసీ ప్రకారం, ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లి చేసుకుంటే ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. సహజీవనం చేసే జంటలు తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే 3 నెలల జైలు శిక్ష విధిస్తారు.



**జవహర్‌లాల్ నెహ్రూనే యూసీసీ కావాలన్నారు**

ఈ బిల్లు ఆమోదం పొందడానికి కొద్ది సేపటి ముందు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 1925లోనే పౌర ఉమ్మడి స్మృతిని మొదటిసారిగా సమర్థించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ (లౌకిక) పార్టీగా లేదని, కేవలం ఒక నిర్దిష్ట సమాజానికి ప్రతినిధిగా మారిపోయిందని ఆరోపించారు.

ఇకపై అసెంబ్లీలో 'ది యూనిఫామ్ సివిల్? కోడ్, అసోం, 2026'పై అడిగిన ప్రశ్నలకు సీఎం హిమంత బిశ్వ శర్మ సమాధానం ఇస్తూ, "ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ఈ చట్టం బీజేపీ లేదా ఆర్?ఎస్?ఎస్? సిద్ధాంతాలపై ఆధారపడి లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 44 ఆధారంగానే రూపొందించాం. వాస్తవానికి యూసీసీకి పెద్ద చరిత్రే ఉంది. దీనిని 1925లో మొదటిసారి కాంగ్రెస్ పార్టీయే డిమాండ్ చేసింది. 1937లో స్వయంగా జవహర్?లాల్ నెహ్రూ దీనిని ప్రవేశపెట్టాలని సూచించారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు యూసీసీని హిందూ, క్రైస్తవ, గిరిజనుల కోణం నుంచి కాకుండా ఖురాన్?, షరియా కోణం ద్వారా చూస్తూ వ్యతిరేకిస్తోంది" అని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్? పార్టీని విమర్శిస్తూ హిమంత కీలక వ్యాఖ్యలు చేశారు. "అసెంబ్లీలో కాంగ్రెస్? వారి ఎమ్మెల్యేల కూర్పు చేస్తేనే వారు అన్ని కులాలు, మతాలు, వర్గాలకు ప్రాతినిధ్యం వహించడం లేదని, కేవలం ఒక నిర్దిష్ట సమాజానికే ప్రాతినిధ్యం వహిస్తున్నారని అర్థం అవుతోంది. కాంగ్రెస్ పార్టీ అసోంకు ప్రాతినిధ్యం వహించడం లేదు. 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీలో కాంగ్రెస్?కు 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో 18 మంది ముస్లిం సమాజానికి చెందినవారు కాగా, ఒక్కరు మాత్రమే హిందువు" అని విమర్శించారు.

**అసోం ప్రజలకు అభినందనలు**

యూసీసీ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్?షా ఎక్స్? వేదికగా, అసోం ప్రజలకు అభినందనలు తెలిపారు. "ప్రధాని మోదీ నాయకత్వంలో, బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరుడి కోసం ఒకే విధమైన చట్టాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఉత్తరాఖండ్?, గుజరాత్? తర్వాత అసోం కూడా ఈ రోజు ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ఆమోదించడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

**ఇది బీజేపీ రాజకీయ ఎజెండా**

అంతకుముందు, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు యూసీసీ బిల్లును తీవ్రంగా విమర్శించాయి. ఈ బిల్లులను బీజేపీ రాజకీయ ఎజెండా అని కొట్టిపారేశారు. ఈ బిల్లుపై ప్రజలతో పెద్ద ఎత్తున చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఈ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు వల్ల మైనారిటీ మత వర్గాల హక్కులకు భంగం వాటిల్లుతుందేమోనని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. "యూసీసీలో పేర్కొన్న విషయాలన్నీ ఇప్పటికే వేర్వేరు చట్టాల రూపంలో అమలులో ఉన్నాయి. బాల్యవివాహాలు, బహుభార్యత్వం, పెళ్లిళ్లు–విడాకుల రిజిస్ట్రేషన్?, భరణం వంటి విషయాలన్నీ మన ప్రస్తుత చట్టాల పరిధిలో ఉన్నాయి. మరి అలాంటప్పుడు మళ్లీ యూసీసీ తీసుకురావడంలో అర్థం ఏమిటి? బీజేపీ కేవలం రాజకీయాలు చేయడానికే ఈ బిల్లును తీసుకొచ్చింది. ఇలా పౌరుల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. గిరిజనులను మినహాయించినప్పుడు ఈ చట్టాన్ని యూనిఫామ్? (అందరికీ సమానమైనది) అని ఎలా పిలుస్తారు?" అని కాంగ్రెస్? ఎమ్మెల్యే వాజెద్ అలీ చౌదరి ప్రశ్నించారు. నిరుద్యోగం, వరదల సమస్య, ప్రభుత్వ పాఠశాలల దుస్థితి వంటి ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి హిమంత ప్రభుత్వం ఈ యూసీసీ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని వాజెద్ అలీ చౌదరి ఆరోపించారు. అయితే ప్రభుత్వం మాత్రం మతంతో సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలు అన్నింటికీ ఒకే రకమైన చట్టాలను అమలు చేయాలనేదే తమ ఉద్దేశమని స్పష్టం చేసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దర్ మాట్లాడుతూ, 2018 నాటి లా కమిషన్ కూడా ఈ బిల్లును పాస్ చేయడానికి అభ్యంతరం పెట్టిందని గుర్తు చేశారు. ఇక అసోం అసెంబ్లీలోని ఏకైక తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎమ్మెల్యే షెర్మన్ అలీ అహ్మద్? ఈ బిల్లులోని నిబంధనలను వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం దురుద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఆరోపించారు.

## సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

దేశ సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో రాజీలేని విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజస్థాన్‌లోని భారత్–పాక్ సరిహద్దు జిల్లాల్లో భద్రతా పరిస్థితులపై అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

**'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'**

అలాగే సరిహద్దు ప్రాంతాల్లోని అన్ని బ్యాంకింగ్ లావాదేవీల్లో చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనల అమలును పర్యవేక్షించాలని కేంద్ర హోంశాఖ పేర్కొంది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలని తెలిపింది. మ్యూల్ అకౌంట్లు, నకిలీ కంపెనీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని సూచించింది. నకిలీ ఆధార్ కార్డులను గుర్తించడంతో పాటు సరిహద్దుల గుండా జరిగే స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్లను హోంశాఖ ఆదేశించింది. సరిహద్దు జిల్లాల్లో జరుగుతున్న నేరాలు, డ్రగ్స్ మహమ్మారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై లోతైన అధ్యయనం చేయాలని సూచించింది. ఈ సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని స్పష్టం చేసింది. సరిహద్దు జిల్లాల జనాభాకు మద్దతుగా నిలవడానికి, మౌలిక సదుపాయాల కొరతను తీర్చడానికి వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది.

**360–డిగ్రీల భద్రతా కవచానికి ఏర్పాటు**

ప్రతి సరిహద్దు జిల్లాకు పౌరులు, ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా సంస్థలతో కూడిన 360–డిగ్రీల భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయాలని అమిత్? షా చెప్పారు. ముఖ్యంగా అంతర్గత సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, అటువంటి నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఆక్రమణలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఇతర సరిహద్దు నేరాల వంటి సమస్యలను పరిష్కరించడానికి బీఎస్ఎఫ్, సీబీడీటీ, ఎన్‌సీబీ, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సరిహద్దు నిర్వహణకు సమన్వయ విధానం అవసరమన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం అందేలా చూడాలని అమిత్? షా ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి '1930' కాల్ సెంటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై రెండు నెలల తర్వాత తిరిగి సమీక్ష, అభిప్రాయ సేకరణ చేపడుతారని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలు ఫలిత ఆధారిత చర్యలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్రమ వలసల ప్రభావం ఇప్పుడు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాలేదని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాటి ప్రభావం పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, గిరిజన ప్రాంతాలు, ఇతర సామాజికంగా, ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాల వరకు విస్తరించిందని ఒక ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవోలేకర్ నేతృత్వంలో జనాభా మార్పులపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్‌ఎల్‌సిడిసి) ఏర్పాటు చేసింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేసే ఈ కమిటీలో సెన్సస్ కమిషనర్‌తో పాటు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఏడాదిలోగా తన నివేదికను సమర్పిస్తుంది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాయింట్ సెక్రటరీ (విదేశీయులు–1) ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని అమిత్? షా చెప్పారు.

## గురువారం సిద్ధరామయ్య రాజీనామా!

కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్దరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్దరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే అవకాశం ఉంది. సిద్దరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్దరామయ్యచెప్పారు.

**విడివిడిగా కలిసిన నేతలు**

ఢిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమార్‌లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్దరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్దరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.

## 'ఈ స్కామ్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలి'

సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాలు భారీ అవకతవకలతో నిండిపోయాయని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ మొత్తం కుంభకోణం వెనుక ఉన్న నిజానిజాలను వెలికితీసేందుకు స్వతంత్రంగా న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అందుకోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో గ్లోబరేనాగా పనిచేస్తున్నప్పుడు వివాదాల్లో చిక్కుకున్న కోఎంప్ట్‌కు సీబీఎస్ఈ కాంట్రాక్టును ఎందుకు ఇచ్చారని కేంద్ర సర్కార్‌ను ప్రశ్నించారు. కోఎంప్ట్ యాజమాన్యానికీ, ప్రధాని మోదీ ప్రభుత్వానికీ మధ్య ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. కాగా, సీబీఎస్ఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ఈ విధానం కారణంగానే తమ సమాధాన పత్రాలు తారుమారయ్యాయని కొందరు విద్యార్థులు ఆరోపించారు. దీంతో తీవ్ర దుమారం రేగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**'విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు'**

మూల్యాంకన వ్యవస్థలో జరిగిన అవకతవకల కారణంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వివాదం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ ఉద్దేశపూర్వక కుట్రను సూచిస్తోందని అన్నారు. మూల్యాంకన వ్యవస్థకు సంబంధించిన కాంట్రాక్టుల కేటాయింపుపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. "సీబీఎస్ఈ ఫలితాల స్కామ్‌తో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇక మోదీజీ విషయానికొస్తే? ఎప్పటిలాగే ఈ విషయంపై ఆయన దగ్గర సమాధానాలు లేవు. జవాబుదారీతనం లేదు." అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల నిర్వహణ బాధ్యత అప్పగించిన కోఎంప్ట్ సంస్థ గతంలో 2019లో తెలంగాణలో గ్లోబరేనా పేరుతో పనిచేస్తూ ఇలాంటి దుశ్చర్యలకే పాల్పడింది. పేరు మారినా ఆ సంస్థ ఉద్దేశం, స్వభావం మారలేదు. ఆ సంస్థ చరిత్ర బహిరంగంగానే ఉన్నప్పటికీ, లెక్కచేయకుండా సీబీఎస్ఈ కాంట్రాక్టును దానికి అప్పగించారు. 18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అలాంటి సంస్థకు అప్పగించారు. ఇది పొరపాటు కాదు.

# పాతపట్నంలో ఘనంగా హైబ్రిడ్ మహానాడుకార్యక్రమం





నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్.** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా హైబ్రిడ్ వర్చువల్ మహానాడు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ మహానాడు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ పరిధిలో హాజరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు , మరియు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ఆదేశానుసారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కేఎస్ఎం ప్లాజాలో బుధవారం ఈ రోజు హైబ్రిడ్ వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి మహానాడు వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ పరిధిలో నిర్వహించిన హాజరు నమోదు కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే ఎంజీఆర్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గంలోని క్లస్టర్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగల మినీ మహానాడు హాజరైన తెలుగుదేశం





**పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 27** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా అధిష్టానం పిలుపు మేరకు బుధవారం గోసుల కన్వెన్షన్ సెంటర్లో మినీ మహానాడు కార్యక్రమం పండుగలాగా జరిగింది. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్త నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశం మేరకు మండల వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడు విజయవంతంగా చేశారు, మండల వ్యాప్తంగా రెండు కస్టర్లుగా విభజించి డిజిటల్ తెరలను ఏర్పాటు చేశారు. విజయవాడ నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని టిడిపి నేతలు కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. అంతకుముందు పార్టీ వ్యవస్థలను నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ శివారెడ్డి,, గుమ్మల మల్లికార్జునరెడ్డి. పొట్టి పాటి రానా ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెడబల్లి ప్రతాప్ రెడ్డి, కొంచెం రామకృష్ణారెడ్డి, తాడిగుట్ట వెంకటసుబ్బారెడ్డి, గాజులపల్లి రామకోటిరెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, రమణ శ్రీలక్ష్మి, ముళ్ళ, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిన్నయ్య కమలాపురం మార్కెట్ యార్డ్ నెంబర్ చెన్నయ్య,, కె రామకృష్ణారెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి . రమణ పల్లి నరసింహారెడ్డి పాలగిరి పెద్ద వెంకటసుబ్బారెడ్డి,, కొండపేట పవన్, షబ్బీర్, గౌస్మీర్, ఖాజా హుస్సేన్, సుధాకర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,,,

# గొల్లప్రోలులో డిజిటల్ వేదికగా ఘనంగా ప్రారంభమైన మహానాడు





**డిజిటల్ స్క్రీన్ల ద్వారా మహానాడు లైవ్ కి తరలివచ్చిన పసుపు సైన్యంలి**

**9 రకాల విందుతో కార్యకర్తలకు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన గుండ్ర సుబ్బారావు**

**కాకినాడ జిల్లా ఞగొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలో అత్యంత వైభవంగా, సరికొత్త సాంకేతిక ఉత్సాహంతో ప్రారంభమయ్యాయి. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు టీడీపీ పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా సరికొత్తగా నిర్వహిస్తున్న ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**అట్టహాసంగా 'హైబ్రిడ్ మోడ్' మహానాడుదేశానికే ఆదర్శం**

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, పొదుపు ఆశయాలకు అనుగుణంగా అత్యంత బాధ్యతాయుతంగా ఈసారి మహానాడును పార్టీ అధిష్టానం 'హైబ్రిడ్ మోడ్' (ప్రత్యక్ష మరియు డిజిటల్ విధానం) లో నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. అనవసర వ్యయ ప్రయాసలను తగ్గించి, అత్యాధునిక సాంకేతికతను జోడించి చేస్తున్న ఈ వినూత్న ప్రయోగం ఇప్పుడు దేశ రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. సాంకేతికతను వాడుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుందని ఈ మహానాడు మరోసారి నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు.

**1,848 క్లస్టర్లలో ప్రత్యక్ష ప్రసారాలు -- నేరుగా అనుసంధానమైన కార్యకర్తలు**

మహానాడు కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి సామాన్య కార్యకర్తకు చేరవేయడానికి అధునాతన సాంకేతికతను వాడుతున్నట్లు సుబ్బారావు వివరించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ అంతటా 1,848 క్లస్టర్లలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గొల్లప్రోలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ ద్వారా గ్రామీణ స్థాయి నాయకులు, కార్యకర్తలు నేరుగా అమరావతి మహానాడు ప్రధాన వేదికతో అనుసంధానమయ్యారు. అధినేత ప్రసంగాన్ని, పార్టీ తీర్మానాలను కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

**కార్యకర్తలకు నోరూరించే విందు -- మజ్జిగ, చెరుకు రసం పంపిణీ**

డిజిటల్ మహానాడుకు విచ్చేసిన కార్యకర్తలకు గొల్లప్రోలు పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం లభించింది. ఈ పండుగ వాతావరణంలో మెను ప్రకారం ప్రత్యేకంగా సిద్ధం చేసిన 9 రకాల నోరూరించే విందు పదార్థాలను కార్యకర్తలకు వడ్డించారు. అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మహానాడుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ చల్లటి మజ్జిగ మరియు శుభ్రమైన చెరుకు రసాన్ని గుండ్ర సుబ్బారావు స్వయంగా అందజేశారు. కార్యకర్తలకు ఎటువంటి లోటూ రాకుండా అన్ని వసతులను అద్భుతంగా పర్యవేక్షించారు.

**పసుపు పండుగను విజయవంతం చేయాలని పిలుపు**

ఈ డిజిటల్ పసుపు పండుగను మరింత విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చాయి. క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేసిన స్క్రీన్ల వద్దకు కార్యకర్తలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి, డిజిటల్‌గా కనెక్ట్ అయ్యి ఈ వేడుకను గ్రాండ్‌గా సక్సెస్ చేయాలని నాయకులు కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో పని చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తెలుగు తమ్ముళ్లు మరియు అభిమానులు , కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నవెంతుర్లలో వైభవంగా గంగమ్మ జాతర

**జాతరలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి**



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని చిన్నవెంతుర్ల గ్రామంలో గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి చిన్నవెంతుర్ల గ్రామానికి విచ్చేసి గ్రామంలో కొలువై ఉన్న గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర వేడుకలకు చుట్టుపక్కల గ్రామాలైన దాన్నవాడ, గొల్లపల్లి, చిన్నవెంతుర్ల గ్రామాలకు చెందిన భక్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొని, భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ చిన్నవెంతుర్ల గ్రామంలో గంగమ్మ జాతర ఎంతో వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి జాతరను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు, రూరల్ సీఐ భాస్కర్ రెడ్డి . ఎస్ ఐ లక్ష్మీ నారాయణ సిబ్బందితో కలిసి జాతర ప్రాంతాన్ని పర్యవేక్షించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు.

## మే 29న కొత్తపల్లిలో బాలికల కోసం 'రుతుక్రమ ఆరోగ్య అవగాహన' కార్యక్రమం

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా), 'బ్రౌజ్' (దీ=ాబొ) స్వచ్ఛంద సంస్థ సంయుక్త సహకారంతో నియోజకవర్గ పరిధిలోని బాలికల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. మే 29వ తేదీన 'మెన్స్ట్రువల్ హెల్త్ మేనేజ్‌మెంట్' (వీఎవీ) పై ఈ సదస్సు జరగనుందని పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఒక ప్రకటనలో తెలిపారు. యు.కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలోని సురక్ష ఫంక్షన్ హాల్‌లో మే 29న ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. బాలికల్లో రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార లోపాలను నివారించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని పీడీ పేర్కొన్నారు. రుతుక్రమం (నెలసరి) పై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, వారిలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. పిఠాపురం నియోజకవర్గంలోని బాలికలందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కవరేజ్ చేయవలసింది గాపాడాపీడీ కోరారు.

## నమస్తే సర్,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**-- చెన్నూరు గ్రామపంచాయతీలో పంట కాలువల పూడికతీత పనుల పరిశీలన**




చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) క్రింద కొనసాగుతున్న పంట కాలువల పూడికతీత పనులను ఎంపీడీఓ శ్రీ బి. కిరణ్ మోహన్ రావు గారు, టెక్నికల్ అసిస్టెంట్లు (TAలు), ఫీల్డ్ అసిస్టెంట్లు (ఫీూలు) కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, శ్రామికుల హాజరు, వేతన చెల్లింపులు, పనుల పురోగతిపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీఓ గారు ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ప్రతి శ్రామికుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం రూ.307 పొందేలా పూర్తి కొలతలతో పనులు నిర్వహించాలని అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీకి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధిక సంఖ్యలో వేతనదారులు హాజరై ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనిస్థలంలో శ్రామికులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎంపీడీఓ గారు, మేట్లు చీవీమీ యాప్ ద్వారా హాజరును సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు నమోదు ప్రతిరోజూ పారదర్శకంగా, సమయపాలనతో నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. పంట కాలువల పూడికతీత పనులు రైతులకు సాగునీటి అందుబాటు పెంచడమే కాకుండా, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, శ్రామికుల ఆర్థిక భద్రత అనే మూడు ముఖ్య లక్ష్యాలతో ఈ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు ఉపాధి పనులకు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీ బి. కిరణ్ మోహన్ రావు గారు కోరారు. "ఉపాధి పనులకు హాజరవుదాం -- పూర్తి వేతనం పొందుదాం --గ్రామాభివృద్ధికి భాగస్వాములమవుదాం." ఎంపిడిఓ, చెన్నూరు.

## టిడిపి కార్యకర్త మృతి

**-- నివాళులర్పించిన టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి**



**నందవరం మే 27(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో టిడిపి కార్యకర్త జయన్న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మృతి చెందిన జయన్న భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం మృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,నాయకులు చిన్న దావీదు, ఏసేపు,మోషన్న, ప్రభాకర్, ఆంధ్రయ్య,సంసోన్,బోయ బుడ్డ రంగన్న,

# గొల్లప్రోలులో మురుగునీటి సరఫరా రోగాల బారిన పడుతున్న ప్రజలు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిగా కలుషితమై వస్తోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు కాలవలోకి చేరుతున్న మురుగునీటినే అధికారులు పంపింగ్ చేసి నేరుగా ఇళ్లకు సరఫరా చేస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**పట్టించుకోని అధికారులు తీవ్రమవుతున్న ఎండలు**

ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు మండిపోతున్నాయి. ఏలేరు రిజర్వాయర్ నుండి నీటి విడుదలను నిలిపివేసి దాదాపు రెండు నెలలు దాటుతోంది. అయితే, రిజర్వాయర్ నీరు ఆగిపోయిన తర్వాత ప్రజలకు ఎలాంటి నీరు అందుతోందనే కనీస అవగాహన కూడా స్థానిక అధికారులకు లేకపోవడం గమనార్హం. కాలవలో నిల్వ ఉన్న మురికి నీటినే మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రభుత్వాలు మారినా మారని రాత**

ఎన్ని ప్రభుత్వాలు మారినా, కొత్త పాలకులు వచ్చినా గొల్లప్రోలు ప్రజల తాగునీటి కష్టాలు మాత్రం తీరడం లేదు. ఏటా వేసవి వస్తే ఇదే దుస్థితి పునరావృతమవుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి, ఈ మురుగునీటి సరఫరాను తక్షణమే నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గొల్లప్రోలు నగర పంచాయతీ ప్రజలందరికీ పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భాష్యం విద్యాసంస్థల విద్యా వ్యాపార అరికట్టాలి

**పాఠశాల పేరుతో ముద్రించి స్టేషనరీని విక్రయిస్తున్న గది సీజ్ చేసిన ఎంఈఓ**

**ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాలను సీజ్ చేయాలి**



**గుంతకల్లు మే 27 (ప్రజా జ్యోతి):** బుధవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భాష్యం పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పేరుతో ముద్రించి విక్రయిస్తున్న స్టేషనరీ గదిని సీజ్ చేసిన గుంతకల్లు ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ నిబంధ నలు తుంగలో తొక్కుతూ ప్రభుత్వం నిబంధనలు ఏమాత్రం పాటించుకోకుండా ఇష్టారాజ్యంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమా టలు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు భాస్యం విద్యా సంస్థలు వసూలు చేస్తున్నాయి ఒకవైపు ప్రభుత్వం విద్య హక్కు చట్టం ప్రకారం వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు పాఠశాలకు పిలవకూడదు ఎండల త్రివ్రతం దృష్టిలో ఉంచుకొని సెలవులు ఇవ్వాలి అని చెబుతున్నప్పటికీ ఉపాధ్యాయులను ముందస్తు అడ్మిషన్లు పేరుతో మానసిక ఒత్తిడి చేయకూడదు అని అనేకమార్లు జిల్లా డీఈవో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు సర్కులర్ రూపంలో తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా ఉపాధ్యాయులు ముందస్తు టార్గెట్లు ఇస్తూ అడ్మిషన్ల పేరుతో పాఠశాలకు పిలిపించుకొని ఉపాధ్యా యులను మానసికంగా వేధింపులు గురి చేస్తున్నారు. అదే కాకుండా విద్య హక్కు చట్ట ప్రకారం పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు మరియు స్టేషనరీను పాఠశాలలో విక్రయించ కూడదు ఈ నిబంధనను భాష్యం విద్యా సంస్థలు పట్టించుకోకుండా ఇష్ట రాజ్యాంగ పాఠ్యపుస్తకా లు స్టేషనరీ పేరుతో వేల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారు భాష్యం పాఠశాలలో ధర్నా నిర్వహించి న ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలో విక్రయిస్తున్న స్టేషనరీ సమాచారం తెలుసుకున్న నాయకులు మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు కి సమాచారం అందజేయడం జరిగింది. ఎంఈఓ మస్తాన్ రావు స్పందిస్తూ ఎంఈఓ ఆఫీస్ నుంచి సిబ్బందిని పంపించి భాష్యం పాఠశాలలో స్టేషనరీ విక్రయిస్తున్న గదిని పరిశీలిం చి పాఠశాల హెడ్ మాస్టర్ తో సమాచారం మేరకు స్టేషనరీ గదిని సీజ్ చేయడం జరిగింది. తదినంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో క్రమశిక్షణ పత్రాన్ని రాయించు కొని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పట్టణ అధ్యక్షు డు వంశీ, ఉపాధ్యక్షు డు చిన్న, నాయకులు చందు, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహణ

**– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**



**ఎమ్మిగనూరు మే 27 (ప్రజాజ్యోతి):** జేసీ దివాకరరెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి సంయుక్త ఆధ్వర్యంలో ముల్లూరు మండలం ప్రాలదొడ్డి గ్రామంలో నేడు రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రమావతార చౌదరి, విస్తరణ శాస్త్రవేత్త డా. టి. శ్రీచందన, జేసీ దివాకరరెడ్డి వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి.ఎల్. వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో సేంద్రీయ వ్యవసాయం, మల్చింగ్ షీట్ల వినియోగం, సమీకృత వ్యవసాయ విధానం, డ్రోన్ సాంకేతికత, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, జీవ ఎరువుల వినియోగం వంటి అంశాలను రైతులకు వివరించారు. రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులు వర్షపు నీటిని సద్వినియోగం చేసుకొని నేలలో తగిన తేమ వచ్చిన తరువాత మాత్రమే విత్తనాలు విత్తాలని సూచించారు. ఎర్ర నేలల్లో కనీసం 50 మిల్లీమీటర్లు, నల్ల నేలల్లో 65--70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తరువాత విత్తడం ద్వారా నేల ఉష్ణోగ్రత తగ్గి మొలక శాతం మెరుగుపడుతుందని తెలిపారు. పత్తి పంటలో విత్తే ముందు రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడీ, రెండు కిలోల సూడోమోనాస్‌ను 100 కిలోల వేపపిండి మరియు పశువుల ఎరువుతో కలిపి ఆఖరి దుక్కిలో వేయడం ద్వారా నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని వివరించారు. పత్తి పంటకు ఎరువుల నిర్వహణలో భాగంగా యూరియాను మూడు దఫాలుగా, డీఏపీని మొత్తం ఆఖరి దుక్కిలో, పొటాష్‌ను రెండు విడతలుగా వినియోగించాలని సూచించారు. అదేవిధంగా మ్యాగ్నీషియం సల్ఫేట్‌ను ఆకులపై పిచికారీ చేయడం ద్వారా రసాయన ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. వేరుశనగ పంటలో ఖరీఫ్‌కు అనువైన అధిక దిగుబడి రకాలుగా కే-9 మరియు టీసీజీఎస్-1694 రకాలను సూచించారు. విత్తనాలకు ట్రైకోడెర్మా విరిడీ శుద్ధి చేయడం ద్వారా విత్తన మరియు వేరుశాఖ తెగుళ్లను నివారించవచ్చని పేర్కొన్నారు. టీసీజీఎస్-1694 విత్తనాలు కేవీకే బనవాసిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మూడు పంటల సీజన్లకు ఒకసారి జనుమును పచ్చి ఎరువుగా సాగు చేసి పూత దశలో నేలలో కలపడం ద్వారా నేల సేంద్రియ కార్బన్ పెరిగి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని రైతులకు వివరించారు. జనుము విత్తనాలు కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. డా. టి. శ్రీచందన మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఫీూం) ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులు ఉమ్మడిగా వ్యవసాయ ఇన్‌పుట్లు కొనుగోలు చేయడంతో పాటు తమ ఉత్పత్తులను సమిష్టిగా మార్కెటింగ్ చేసుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం ఆవిర్భించిన పార్టీ టిడిపి

**– గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి– తెలుగుదేశం పార్టీ ఆశయాలను , సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్ళాలి మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం ఆవిర్భించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు సింగ్ నగర్ షాది ఖానా నందు క్లస్టర్ 1 ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . అనంతరం మహానాడు ప్రాముఖ్యత పై ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమం , రాష్ట్ర అభివృద్ధి పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ దిశగా గత పాలనలో గాడిలో పడిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. మహానాడు ద్వారా కార్యకర్తలకు పార్టీ చరిత్ర , సిద్ధాంతాలు ,భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు ,నాయకత్వం పట్ల కార్యకర్తలు నిబద్ధతతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు.గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపే తా నికి ప్రతీ ఒక్క కార్య కర్త కృషి చేయాలని పిలు పుని చ్చారు. ఈ కా ర్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి 57 ,58 వ డివిజన్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





## మహిళలు విషయంలో చిల్లర వేషాలు వేచినా!..

ప్రేమపేరుతో మోసం చేచినా!..

మహిళలకు ఏఅవసరం వచ్చినా!..

పోలీస్ స్టేషన్ ఉంది న్యాయం జరుగుతుందని మార్చిపోకండి!..

ఎస్సై ఎస్.డి.సాధిక్!..





**వి.ఆర్.పురం,మే27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మహిళలు విషయంలో ఆకతాయిలు చిల్లరవేషాలువేస్తే చూస్తూ ఊరుకునేప్రశక్తిలేదని ఎస్సై ఎస్.డి.సాధిక్, హెచ్చరించారు. బుధవారం మహిళలపై జరుగుతున్న అత్యకృత్యాలపై మీడియా సమావేశంఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా,ఎస్సై ఎస్.డి సాధిక్,మాట్లాడుతూ,ఇటీవల చోటు చేసుకుంటున్న ఆత్మహత్యల నేపథ్యంలో చింతూరు ఎస్.పి అమిత్ బర్ధన్,డి.ఎస్.పి హేమంత్,సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఆదేశాలు మేరకు, ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.వివరాల్లోకి వెళ్తే....వరరామచంద్రాపురం,మండల ఎస్.టి,కాలనీకి చెందిన దేరా సౌజన్య,తండ్రి శ్రీనివాసరావు,"తల్లి"ఉమారాణి, గత రెండేళ్లుగా ముత్యాల హార్ష వర్ధన్,"తండ్రి"దుర్గా ప్రసాద్,(లేటు)తల్లి సాయి లక్ష్మి, చింతరేగుపల్లి,వాస్తవ్యులు, అమ్మాయిని వాట్సాహప్ ద్వారా ప్రేమాయణం నడిపి,పెళ్లి విషయం,వచ్చేసరికి తప్పించుకోవడానికి ప్రయత్నం చేయడంతో,డ్రింకు బాటిల్లో ఎలుకలమందు కలిపిత్రాగి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు.ఈ నెల 21ఎలుకలు మందు సేవించిన మృత్యువుతో పోరాడి కన్ను మూసిందని వివరించారు.ముత్యాల హార్ష వర్ధన్ పై(సెక్షన్ 318 క్లాస్ 2 108,కేసు నమోదుచేసి నేడురిమాండ్ కు తరలించినట్లు మీడియాకు వివరించారు.(క్రైమ్ నెంబర్,17/26,)మళ్ళీ,మళ్ళీ చెప్పుతున్నాం.మీకు ఏకష్టం వచ్చినా వెంటనే ఎస్సై ఎస్.డి,సాధిక్,ని సంప్రదించి రక్షణ పొందాలని స్పష్టంచేశారు. చట్టాలున్నాయి.మేమున్నాం,మీరు చేయాల్సింది ఒక్కటే మమ్మల్ని సంప్రదించడమే.మహిళలు మీకు ఏకష్టం,ఏఅన్యాయం జరుగినా పోలీసులను ఆశ్రయించి,సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.మహిళలు పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించి నా,వేధింపులకు గురిచేసినా,చట్టంపని చట్టం చేస్తుందని హెచ్చరించారు. మహిళలు భయపడకుండా తమ సమస్యలు నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,సూచించారు.

## నందమూరి చిత్రపటానికి నివాళులతో ఘనంగా ప్రారంభమైన కూనవరం మండల 'మహానాడు'



**కూనవరం, మే 27 (ప్రజాజ్యోతి):**కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మహానాడు' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, పొడియం అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎస్కే రసూల్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నందమూరి తారకరామారావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ కమిటీల బాధ్యులు, గ్రామ కమిటీ నాయకులు, బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, సీనియర్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గేర్ మారుస్తాం!..జనసేనపార్టీ కోసం పనిచేస్తాం!..

జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..



**వి.ఆర్.పురం మే27(ప్రజాజ్యోతి ప్రతినిది)** గేర్ మారుస్తాం,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో, జనసేన పార్టీ,నెంబర్ వన్,స్థానంలో నిలిపేందుకు,ఆహార్నిశలు శ్రమిస్తామని, ఈఫోటోచూస్తే మీకే అర్థంమౌతుంది. జనసేన పార్టీని, నమ్మి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయసాధన కోసం, జనసేనపార్టీ, విస్తరణదిశగా నిరంతరం పని చేస్తున్నామని జనసేన పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు, జనసేన పార్టీ వీరమహిళ బాగుల ప్రమీల రాణి, ఎర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం, షెల్టన్ హోటల్లో ముఖ్య కార్యకర్తలు సమావేశంనిర్వహించారు.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్,రాష్ట్ర నాయకులు,జిల్లా మంత్రి ముఖ్య అధితులుగా హాజరయ్యారు. దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీకార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఆదర్శంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ప్రతీకుటుం బంతో జనసేన పార్టీకి అనుబంధం ఉందని చెప్పారు. ఆ సంబంధాల మెరుకై నడుంబిగించి పనిచేయాల్సిన అవరం ఉందని వివరించారు. రాజమహేంద్రవరం షెల్టన్ హోటల్లో జరిగిన సమావేశంలో తీసుకున్న ప్రతీనిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి

-- నివాళులర్పించిన టిడిపి

మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి



**నందవరం మే 27(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని హాలహార్వి గ్రామంలో టిడిపి కార్యకర్త జయన్న మృతి చెందాడు.విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మృతి చెందిన జయన్న భౌతికయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,నాయకులు చిన్న దావీదు,ఏసేపు,మోషన్న, ప్రభాకర్, ఆంధ్రయ్య,సంసోన్,బోయ బుడ్డ రంగన్న, భూషణం, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు కృతజ్ఞతలు...!!




**జి.కొండూరు :(మే 27,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండలంలో క్లస్టర్ -5 కవులూరులో ఇంచార్జ్ బొర్రా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అలాగే క్లస్టర్ -6 అంకేం సురేష్ ఆధ్వర్యంలో జి.కొండూరులో జరిగిన మహానాడు కార్యక్రమానికి మండలంలో ఆయా గ్రామాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా తరలివచ్చి మొదటిరోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు,మండల పార్టీ కార్యదర్శి లంకా నాగేశ్వరరావు మంగళవారం పత్రిక ముఖంగా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మహానాడు సందర్భంగా జి.కొండూరు క్లస్టర్ -6 లో అలాగే కవులూరు క్లస్టర్ -5 పసుపు దళం కనులవిందు చేసిందన్నారు. మహానాడు సందర్భంగా మొదటి రోజు వాతావరణం ప్రకృతి కూడా ఎండా, వేడి లేకుండా వాతావరణం చల్లబడిందన్నారు. ఇలాగే రెండో రోజు 28వ తేదీ కూడా మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా కార్యకర్తలు,నాయకులు తరలివచ్చి విజయవంతంగా చేయాలని వేముల కొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు తెలిపారు.

## నేడు విద్యుత్ బిల్లు చెల్లించవచ్చు



**గుంతకల్లు మే 27 (ప్రజా జ్యోతి):** నేడు బక్రీద్ పండుగ సందర్భంగా విద్యుత్ బిల్లు వసూల్ కేంద్రాలు తెరిచి ఉంటాయి మరియు ఆదివారం కూడా బిల్లు వసూల్ కేంద్రాలు తెరిచి ఉంటాయని వినియోగదారులు విద్యుత్ బిల్లు చెల్లించవచ్చున్నాని ఏడి నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు .ఎ ఈ.ప్రసన్నకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగ దారులు సకాలంలో విద్యుత్ బిల్లు చెల్లించి సహకరించా లని ఏఈ ప్రసన్నకుమార్ తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ యోగ ఫ్రీ ప్రాక్టీస్.



**చింతూరు మే 27 ప్రజాజ్యోతి** చింతూరు లోని శబరి నది ఒడ్డున బుధవారం జూన్ 25 ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగ నిర్వహించారు.చింతూరు సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్, బ్రాంచి ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ ఫ్రీ ప్రాక్టీస్ నిర్వహించారు. సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ సిబ్బంది,పోస్టల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొని యోగా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షుడు డాక్టర్ యస్ కే హనీఫ్ యోగ గురించి శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా శిక్షణ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు నియమ నిబంధనలతో యోగా నేర్చుకుని సమాజానికి దేశానికి ఆదర్శంగా ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది కృష్ణ, కృష్ణ అర్జున్, అల్లి శ్రీను, రవ్వ సీతారామయ్య, అల్లి హిరణ్, పులి వెంకటనారాయణ, రవితేజ అభిరామ్ కృష్ణ మనీ కంట, ధనరాజ్, భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి





**మాధవరం హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటాం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**ఎమ్మిగనూరు ప్రతినిధి మే 27(ప్రజా జ్యోతి):** ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, హౌసింగ్ లే ఔట్ లో రోడ్డు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని హౌసింగ్ లే ఔట్ ను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ, అక్కడే ఉన్న లబ్ధిదారులు సుగుణ, ఈరన్న, జమ్మయ్య లతో మాట్లాడుతూ శ్రీ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను ఆరా తీశారు.. కరెంట్, నీటి సౌకర్యం ఉన్నాయని రోడ్డు సమస్య ఉందని రోడ్డు వేయించాలని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు..రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. హౌసింగ్ లే ఔట్ లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు.. లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలన్నారు. అవసరమైన చోట రుణాలు ఇప్పించాలని, దశలవారీగా పర్యవేక్షిస్తూ ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, మంత్రాలయం తహసిల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వరరామచంద్రపురంలో అట్టహాసంగా....

మహానాడు-2026....ప్రజాసంక్షేమం,పార్టీ బలోపేతమే ధ్యేయంగా..

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..క్లస్టర్ ఇంచార్జ్,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..

సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు!..ప్రధాన కార్యదర్శి పాయం రామారావు!..

మాజీ ప్రెసిడెంట్ గొంది చంద్రయ్య!..సీనియర్ నాయకులు ముత్యాల రామారావు!..

బీరక సూర్య ప్రకాష్ రావు!..సీనియర్ నాయకులు పెందుర్తి సుదర్శన్ రావు!..









**వి.ఆర్.పురం,మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని వరరామచంద్రపురం మండలకేంద్రంలో నేడు 'మహానాడు-2026' కార్యక్రమం పండుగ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. పార్టీ ప్రతిష్టాత్మకంగా భావించే ఈవార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో భారీ మహానాడు సభ'ను ఏర్పాటుచేశారు.ఈసభకు నియోజకవర్గ,మండలస్థాయి ప్రజాప్రతినిధులు,ముఖ్యనేతలతో పాటు గ్రామీణ ప్రాంతాల నుండి సామాన్య కార్యకర్తలు,మహిళలు, యువకులుభారీ సంఖ్యలో తరలివచ్చారు.సభాప్రాంగణంలో ఏర్పాటుచేసిన భారీ లైవ్ స్క్రీనింగ్ ద్వారా మహానాడు వేదికపై ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానాలు,పార్టీ భవిష్యత్తు కార్యాచరణను శ్రేణులు నిశితంగా వీక్షించి,అనేక కీలక విషయాలను తెలుసుకున్నారు.సభప్రారంభంలో తెలుగుజాతి ఆత్మగౌర వాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపు రుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు, చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "రాజకీయాలంటే వ్యాపారం కాదు ప్రజాసేవ "ఒకయజ్ఞం"అని చాటిచెప్పిన అన్న నందమూరి తారకరా మారావు,ఆశయాలే నేటికీ పార్టీకి మార్గదర్శకమని నేతలుకొ నియాడారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు,పక్కాగృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానా యకుడిస్పూర్తితో,నారా చంద్రబాబునాయుడు,విజన్, నారా లోకేష్,నూతన ఆలోచనలతో పార్టీ అంకితభావంతో ముం దుకు సాగుతోం దని స్పష్టంచేశారు. లైవ్ స్క్రీనింగ్ ద్వారా ప్రసారమైన మహానాడు ముసాయిదా తీర్మానాల్లో మహిళల సంక్షేమానికి సంబంధించి ప్రకటించిన గణాంకాలు కార్య కర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి.

**తల్లికి వందనం!..:-**

ఈ పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ. 15,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తూ,మొత్తం రూ.10,090 కోట్లు కేటాయించడం జరిగింది.

**దీపం-2 పథకం: -**

మహిళల పొయ్యిల్లో వెలుగులు నింపేందుకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తూ,ఇప్పటివరకు 4 కోట్ల సిలిండర్ల పంపిణీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

**భద్రతకు ప్రాధాన్యత:-**

మహిళల రక్షణ కోసం 13 ప్రత్యేక ఫీచర్లతో కూడిన "శక్తి యాప్"ను ప్రవేశపెట్టి, వేధింపులపై 'జీరో టాలరెన్స్' విధానా న్ని అమలు చేస్తున్నారు. ఆర్థిక,సామాజిక తోడ్పాటు: 16.27 లక్షల మంది వితంతువులకు నెలవారీ పెన్షన్ రూ.4,000కు పెంచడం, అంగన్‌వాడీల జీతాలు రూ. 11,500కు మరియు ఆశా వర్కర్ల జీతాలు రూ. 10,000కు పెంచడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలను గుర్తుచేశారు. అలాగే మహిళా పారిశ్రామికవేత్తలకు 35% వరకు సబ్సిడీ, మహిళా సంఘాలకు రూ. 68,830 కోట్ల బ్యాంక్ లింకేజీలు కల్పించారు.పార్టీ కోసం రక్తం చెందించే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని,వారి సంక్షేమానికి అధిష్టానం కట్టుబడి ఉందని సభలో నాయకులు పేర్కొన్నారు. ప్రమాద బీమా పెంపు:- కేవలం రూ.100 సభ్యత్వ రుసుముతో కార్యకర్తల ప్రమాద బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం జరిగింది.

**భరోసా:-**

2015 నుండి 2026 వరకు కార్యకర్తలకు క్లెయిమ్ అయిన బీమా సొమ్ము మొత్తం రూ. 155 కోట్లు కాగా, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 20 లక్షల మందికి పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

**ఆరోగ్య రక్షణకు 'న్యూట్రిఫుల్' యాప్:-**

కార్యకర్తల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా "న్యూట్రీ ఫుల్" యాప్‌ను రూపొందించి,ప్రముఖ ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకున్నారు.దీని ద్వారా పార్టీ ప్రతినిధులకు,నాయకులకు 50 రకాల రక్త పరీక్షలను ఉచితంగా అందిస్తున్నారు.

**గ్రీవెన్స్ సెల్:-**

క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసం ఇప్పటివరకు 14 లక్షల వినతులను స్వీకరించి,వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతిశుక్రవారం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇంచార్జీలు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. యువతను కేవలం ఓటర్లుగా కాకుండా దేశ ప్రగతికి దిక్సూచిగా మార్చేందుకు పార్టీ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**రాజకీయ ప్రాధాన్యత:-**

1982లో పార్టీ స్థాపించినప్పటి నుండి యువతకు ప్రాధాన్యత ఇస్తూ,గత 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా 45% సీట్లు యువ అభ్యర్థులకేకేటాయించారు. ప్రస్తుతం ప్రకటిం చిన పార్టీ పదవుల్లో జాతీయ,రాష్ట్ర కమిటీలలో యువతకు ఏకంగా 63% స్థానం కల్పించి పెద్దపీట వేశారు.15కు పైగా జిల్లాలకు యువ నాయకులనే అధ్యక్షులుగా నియమించారు.

**నైపుణ్యాభివృద్ధి (స్కిల్ అసెస్మెంట్):-**

"ప్రతి ఒక్కరికీ నైపుణ్యం,ప్రతి కుటుంబానికి భవిష్యత్తు"అనే నినాదంతో మంగళగిరి నియోజకవర్గంలో తొలిసారిగా స్కిల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 675 మంది ఎన్యూమరేటర్ల ద్వారా డోర్-టు-డోర్ సర్వే చేపట్టి, ఇప్పటివరకు 1,61,421 కుటుంబాలను సర్వే చేశారు. పి.ఎం.కె.వి.వై,ద్వారా యువతకు ఉపాధి శిక్షణ ఇస్తున్నారు.

**✓తవైఫల్యాలపై ధ్వజం:-**

వైసిపి హయాంలో రాష్ట్రం నైపుణ్యాల నివేదికలో 1వ స్థానం నుండి 7వ స్థానానికి పడిపోయిందని,నిరుద్యోగిత రేటు 4 శాతం నుండి 24 శాతానికి పెరిగి యువత భవిష్యత్తు నాశనమైందని ముసాయిదా తీర్మానాల్లో ఎండగట్టారు.పేదల సేవలో సూపర్ 6.అన్నదాతకు అండగా,సమాజంలో వెనుకబడిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, బ్రాహ్మణ, వైశ్య, కాపు, క్రిస్టియన్ వర్గాల సంక్షేమానికి 'సూపర్ 6' పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సభ ముక్తకంఠంతో కొనియాడింది. పెన్షన్లు,అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం మరియు నదుల అనుసంధానం ద్వారా అన్నదాతకు సుభి క్షమైన పాలన అందిస్తామని తీర్మానించారు.అమరావతి అభివృద్ధి అభివృద్ధి వికేంద్రీకరణ, మౌలిక రంగాల ప్రగతి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం జరుగుతోందని స్పష్టం చేశారు.?చిన్న కార్యకర్త నుండి పెద్దనాయకుడి వరకు అందరూ ఒకే వేదికపైకి చేరి,లైవ్ స్క్రీనింగ్ ద్వారా మహానాడు తీర్మానాలను తిలకించి,రాబోయే రోజుల్లో ప్రజాపక్షాన పోరాడేందుకు కరతాళ ధ్వనుల మధ్య శ్రేణులు ప్రతిజ్ఞ చేయడంతో వరరామచంద్రపురంలో నిర్వహించిన ఈ మహానాడు సభ' మొదటిరోజు అత్యంత విజయవంతంగా ముగిసింది.ఈ మహానాడు కార్యక్రమానికి అతిరథమహారథులు నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన 'మహానాడు'







**వర్చువల్ పద్ధతిలో వీక్షించిన తెలుగు తమ్ముళ్లు..!**

**హాజరైన తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**హోళగుంద, మే 27, ప్రజా జ్యోతి న్యూస్ –** తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల అసలైన పెద్ద పండుగ 'మహానాడు' కార్యక్రమం బుధవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పసుపు తోరణాలు, పార్టీ జెండాలతో ఫంక్షన్ హాల్ పరిసరాలు పసుపుమయంగా మారాయి.

**డిజిటల్ స్క్రీన్లపై 'మహానాడు' సందడి**

ఇంధన పొదుపును ప్రోత్సహించడంలో భాగంగా, ఈసారి మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.అధినేత ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్లస్టర్ – 1 సంబంధించి హెబ్బటం గ్రామంలో మరియు క్లస్టర్ 2 పరిధిలోని హోళగుంద మండల కేంద్రంలో స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.హోళగుంద మండలానికి చెందిన తెలుగు తమ్ముళ్లు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మహానాడు మహోత్సవాన్ని వర్చువల్ పద్ధతిలో ఎంతో ఉత్సాహంగా వీక్షించారు.

**ముఖ్య అతిథిగా టీడీపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం పండుగ మాత్రమే కాదు.. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నాడు నందమూరి తారకరామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను పునశ్చరణ చేసుకునే వేదిక అని అన్నారు.నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, ఇంధన పొదుపు ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి వర్చువల్ మహానాడుకు శ్రీకారం చుట్టడం అభినందనీయని అన్నారు.కార్యకర్తలే పార్టీకి కొండంత అండ అనీ,రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు.త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడంతోపాటు, ఆలూరులో టిడిపి పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ లకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హోళగుంద క్లస్టర్ – 2 పరిధిలోని ముఖ్య నాయకులు,టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు,బూత్ ఇంచార్జ్ లు,భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన 'మహానాడు'







**వర్చువల్ పద్ధతిలో వీక్షించిన తెలుగు తమ్ముళ్లు..!**

**హాజరైన తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**హోళగుంద, మే 27, ప్రజా జ్యోతి న్యూస్ –** తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల అసలైన పెద్ద పండుగ 'మహానాడు' కార్యక్రమం బుధవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పసుపు తోరణాలు, పార్టీ జెండాలతో ఫంక్షన్ హాల్ పరిసరాలు పసుపుమయంగా మారాయి.

**డిజిటల్ స్క్రీన్లపై 'మహానాడు' సందడి**

ఇంధన పొదుపును ప్రోత్సహించడంలో భాగంగా, ఈసారి మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.అధినేత ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్లస్టర్ – 1 సంబంధించి హెబ్బటం గ్రామంలో మరియు క్లస్టర్ 2 పరిధిలోని హోళగుంద మండల కేంద్రంలో స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.హోళగుంద మండలానికి చెందిన తెలుగు తమ్ముళ్లు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మహానాడు మహోత్సవాన్ని వర్చువల్ పద్ధతిలో ఎంతో ఉత్సాహంగా వీక్షించారు.

**ముఖ్య అతిథిగా టీడీపి రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం పండుగ మాత్రమే కాదు.. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నాడు నందమూరి తారకరామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను పునశ్చరణ చేసుకునే వేదిక అని అన్నారు.నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, ఇంధన పొదుపు ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి వర్చువల్ మహానాడుకు శ్రీకారం చుట్టడం అభినందనీయని అన్నారు.కార్యకర్తలే పార్టీకి కొండంత అండ అనీ,రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు.త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడంతోపాటు, ఆలూరులో టిడిపి పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ లకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హోళగుంద క్లస్టర్ – 2 పరిధిలోని ముఖ్య నాయకులు,టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు,బూత్ ఇంచార్జ్ లు,భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో మొదటి రోజు మహానాడు కార్యక్రమం విజయవంతం




**రాష్ట్ర అధినేత చంద్రబాబు నాయుడు యువనేత లోకేశుల ప్రసంగాలను**

**డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రచారం అయ్యే ప్రసంగాలను**

**వీక్షించిన పార్టీ నాయకులు. కార్యకర్తలు అభిమానులు. అనంతగిరి**

**మండలం. మే 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్ర సామాజిక భవనం వద్ద బుధవారం నాడు ఏర్పాటుచేసిన మొదటి రోజు మహానాడు కార్యక్రమం ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షుడు భీమరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు.అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డిజిటల్ స్కిన్ ద్వారా ప్రచారం అయ్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినేత నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర యువ నేత లోకేష్ ప్రసంగాలను శ్రద్ధగా వీక్షించి జేజేలు కొట్టారు. పార్టీ చరిత్రలో ఇటువంటి మహానాడు కార్యక్రమం జరగలేదని నేడు ప్రతి మండలాలలో మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం హర్షించ దగ్గ విషయమని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ అధినేతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతగిరి గ్రామం తెలుగుదేశం పార్టీ పసుపు జెండాలు. తోరణాలు. పార్టీ నాయకుల ఫ్లెక్సీలతో పసుపు మయంగా కనిపించింది. రెండవ రోజు గురువారం నాడు మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు భీమరాజు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పాంగి రవీంద్ర మహిళా పార్లమెంటు ఉపాధ్యక్షురాలు పాంగి రాధిక. మండల క్లస్టర్ ఇంచార్జ్ పాంగి బాబి. క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. మండల ఆర్గనైజ్ సెక్రెటరీ భీమవరపు గంగులు. పార్టీ సీనియర్ నాయకుడు బీంపోలుశివ. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. సీనియర్ నాయకుడు పాంగి భీమన్న. పార్టీ సీనియర్ ప్రతినిధిదయానిధి. మహిళా ప్రతినిధులు బూర్జ్యలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమాన్ని స్థానిక మండల పార్టీ నాయకులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో పరిశీలించేందుకుగాను అరకు పార్లమెంట్ అబ్జర్వర్ జగదీశ్వరరావు కార్యక్రమానికి హాజరై తగుతసూచనలు సలహాలు అందించారు .

## ఘనంగా డిజిటల్ మహానాడు 2026 వేడుకలు-పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**నందవరం, మే 27(ప్రజాజ్యోతి ):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్–1పరిధిలో మహానాడు డిజిటల్ కార్యక్రమాన్ని నందవరం మండల కేంద్రంలో కురువ కళ్యాణ మండపం క్లస్టర్ ఇన్చార్జి ధర్మపురం గోపాల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పవతి,చిన్నకొత్తిలి డీసీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,టీడీపీ మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ కాసిం వలి, మండల టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ముగతి భార్గవ్ యాదవ్,బ్రహ్మానంద రెడ్డి గజేంద్ర రెడ్డి లు హాజరయ్యారు.ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి,పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు మరియు మాజీమంత్రి బీవీ మోహన్ రెడ్డి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న నాయకులను,కార్యకర్తలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ కమిటీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్,డీజల్ ధరలు తగ్గించాలి.

**వరుసగా పెట్రోల్,డీజల్ ధరలు పెంచి ప్రజల పై భారాలు మోపడం ఆపాలి.**

**సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**




**బ్రహ్మంగారిమఠం–ప్రజాజ్యోతి మే 27** కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు పై వరుస భారాలు వేసే విధంగా పెట్రోల్, డీజల్ ధరలను పెంచుకుంటూ పోతున్నారని గడిచిన నెల రోజులలో మూడు సార్లు పెంచి ప్రజల పై భారాలు మోపడం జరిగిందని పెంచిన పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు బ్రహ్మంగారిమఠం ప్రజా సంఘాల కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా ఇంధన, గ్యాస్ ధరలు పెంచి ప్రజల పై వరుస భారాలు మోపుతుందని అన్నారు. గడిచిన పదిహేను రోజులలో మూడు సార్లు ఇంధన, గ్యాస్ ధరలు పెంచిందని అన్నారు. ఎప్పుడూ లేనంత రీతిలో వరుసగా పెట్రోల్, డీజల్ పై ఇప్పటి వరకు 7 రూపాయలు వరకు పెంచి మరింత భారం వేసిందని అన్నారు. నరేంద్ర మోదీ పొదుపు వాడకం అని ఇంధనం తగ్గించాలని, బంగారం కొనడం ఆపాలని ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తూ ఒక దేశ ప్రధాని హోదాలో కాకుండా సలహాలు ఇవ్వడం విచిత్రంగా ఉందని అన్నారు. అమెరికా ఇరానా పై యుద్ధం చేస్తూ ముడి చమురుపై ఒత్తిడి తెస్తుంటే అమెరికా పై మోదీ ఒక్క మాట కూడా మాట్లాడకుండా కార్పొరేట్ల లాభాలు చేకూర్చే విధానాలు తేవడం దారుణం అన్నారు. దీని కారణంగా పరోక్షంగా రవాణా వ్యవస్థ పై భారం పడుతుందని రవాణా ఛార్జీలు, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం విడనాడాలని తక్షణం పెంచిన ధరలు తగ్గించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సానా గోవింద్, సన్న బోయిన హరి లు పాల్గొన్నారు.

## మురుగు సమస్య తీర్చండి మహాప్రభో..!

**కవిటం ఉత్తరపేట కొత్త కాలనీవాసులు ఆవేదన**



**పోడూరు, (ప్రజా జ్యోతి),- మే -27 :** పోడూరు మండలం కవిటం ఉత్తరపేట కొత్తకాలనీలో మురుగు సమస్య ఏళ్ల తరబడి వెంటాడుతోంది. సుమారు 250 కుటుంబాలు నివాసం ఉంటున్న కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు వెళ్లే దారి లేక వర్షం వస్తే కురిసిన వర్షపు నీరు రోజుల తరబడి రహదారిపైనే నిలుస్తోంది. ప్రతి ఇంటి నుండి వాడపు వాడకం నీరు వెళ్లే మార్గం లేక కాలనీవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. మురుగునీరు నిల్వతో దోమలు, దుర్గంధంతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారంకాక నానా అవస్థలు పడుతున్నామని, ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.ఈ సమస్యను మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి నాయకులు తీసుకువెళ్లగా రూ. 3.50 లక్షల వ్యయంతో మురుగు సమస్య పరిష్కరించేందుకు తొలుత కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నిధులు మంజూరు చేశారు. కల్వర్టు నిర్మాణం, తదుపరి మురుగు మళ్లింపుతో ఆక్రమించిన ప్రభుత్వ భూమి తిరిగి ప్రజాప్రయోజనం కోసం స్వాధీనం చేయాల్సి వస్తుందని గ్రామానికి చెందిన కొందరు పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు చేయడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో మురుకు సమస్యపై వచ్చిన పీజీఆర్ఎస్ రిపోర్టు వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి అధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని అని తెలిపారు.

## వర్చువల్ విధానంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన మొదటిరోజు మహానాడు



**తాళ్లపూడి, మే, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం సాయి తేజ థియేటర్ మరియు కాకర్ల కళ్యాణ మండపంలో వర్చువల్ విధానంలో ఏర్పాటుచేసిన మహానాడు వేడుకకు హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలు స్క్రీన్లపై నాయకుల యొక్క ప్రసంగాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ ప్రతి ఏటా భారీగా ఒకే చోట సభను నిర్వహించే తీరు మారిందే తప్ప, మహానాడు స్ఫూర్తి మారలేదని స్పష్టం చేశారు. జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక అయితే పసుపు జెండా తెలుగువారి ఆత్మ గౌరవానికి చిహ్నమన్నారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందినీ, తెలుగుదేశం పార్టీ నాయకుల పైన దాడులు, అక్రమ కేసులు ఎదురైనా పార్టీ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. ఈ మహానాడు లో మొత్తం 19 కీలక తీర్మానాలకు ఆమోదం లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 10, సూపర్ సిక్స్ పథకాలు, ఉపాధి, సాగునీరు, పెట్టుబడుల ఆకర్షణపై సుదీర్ఘ చర్చ జరిగింది. పేదలకు యువతకి కావలసింది ఉద్యోగాలు కానీ, గొడ్డలి పోట్లు కాదు అని వైసీపీ పై సెటైర్లు వేశారు. అంతేకాకుండా రెండేళ్లలో కరెంట్ ఛార్జీలు పెంచలేదనీ, భవిష్యత్‌లోనూ పెంచమని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 15 నాటికి ఏపీ అంతటా డిజిటల్ హెల్త్ ప్రాజెక్టు ప్రారంభిస్తామని ప్రకటించారు. విజన్ పాలిటిక్స్‌కు నాంది పలికింది చంద్రబాబు నాయుడు అని అన్నారు. వైసీపీ, టీడీపీ విధానాలకు ఉన్న తేడాను వివరించారు. మొత్తంగా కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ మహానాడు మొదటి రోజు సమావేశాలు ముగిశాయి.

## వేసవి విజ్ఞాన శిబిరం లో వివేకానంద, వీరేశలింగం జీవిత చరిత్రల పై అవగాహన.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 27.** పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం విద్యార్థులకు స్వామి వివేకానంద, కందుకూరి వీరేశలింగం, యోగి వేమన జీవిత చరిత్రలను వివేకానందుని సూక్తులను విద్యార్థులకు వివరించారు. యోగి వేమన శతక పద్యాలను విద్యార్థుల చేత చదివించారు. మహాత్ముల జీవిత చరిత్రలను విద్యార్థి దశ నుండి అవగాహన చేసుకుంటే జీవితంలో ఉన్నత ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వంతో ముందుకు సాగటమే కాకుండా మంచి భవిష్యత్తు ఏర్పరచుకుంటారని కార్యక్రమ నిర్వాహకులు పి గోపాలకృష్ణ గోఖలే పేర్కొన్నారు. కే ఈ ఎస్ ఫణి కుమార్ కే వి వి సత్యనారాయణ గ్రంథాలయ పాలకురాలు వర్ధనపు శాంతి కుమారి వాలంటీర్ యమ్ బాలు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పండుగలా మహానాడు కార్యక్రమం

**- పెనమలూరు లో కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలపై దిశానిర్దేశం**

**- ముఖ్య అతిథుగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**



**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజకవర్గంలో డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం సందడిగా జరిగింది. కానూరు కళ్యాణ మండపం నందు క్లస్టర్ -1 , కుబేర అపార్ట్మెంట్స్ క్లస్టర్ -4 , కెకె.ఆర్ ఫంక్షన్ హాల్ క్లస్టర్ -6 ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కార్యకర్తలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు కార్యకర్తలను ఆకట్టుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన ఈ మహా నాడు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రమణా రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లలోనే రాష్ట్రంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం , రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ సిద్ధాంతాలు ,ఆశయాలు ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని , పార్టీ నాయకులు , కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ క్లస్టర్లకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జి లు వెలగపూడి శంకర్ బాబు ,ధనకోటేశ్వరావు మరుపూడి ,తుమ్మల రామకుమార్ , కో ఇంచార్జి లు షేక్ ఇమామ్,పూర్ణ చంద్రరావు , శ్రీధర్ మొక్కపాటి ,నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవులూరులో క్లస్టర్ 5డిజిటల్ మహానాడుకు కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు








**జి.కొండూరు :( మే 27,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్ర వ్యాప్తంగా 27,28 తేదీల్లో జరుగుతున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా జి. కొండూరు మండల పరిధిలోని కవులూరు గ్రామంలో క్లస్టర్ -5 ఇన్ ఛార్జ్ బొర్రా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మొదలైన డిజిటల్ మహానాడు కార్యక్రమానికి మంగళవారం తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. క్లస్టర్-5 పరిధిలో ఉన్న గ్రామాలు చిన్న నందిగామ, కోడూరు,గుర్రాజుపాలెం, కుంటముక్కల, వెంకటాపురం,వెల్లటూరు,కందులపాడు హెచ్.ముత్యాలంపాడు, ఆత్కూరు, వెలగలేరు,కవులూరు తదితర గ్రామాలనుండి తెలుగు తమ్ముళ్లు ఐక్యతగా కలిసి ఉత్సాహంతో డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్లస్టర్ -5 ఇంచార్జ్ బొర్రా అశోక్ కుమార్ తోను తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావులతో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ డిజిటల్ మహానాడుకు వెల్లటూరు నుండి పచ్చిగోళ్ళ బాలకృష్ణ యూత్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పసుపు సైన్యం మహానాడులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే కుంటముక్కల నుండి సహకార సొసైటీ చైర్మన్ సుఖవాసి శ్రీహరి ఆధ్వర్యంలో తెలుగు యువత మరియు ఆత్కూరు, చెవుటూరు సాకార సహకార సొసైటీ చైర్మన్ ఈమని మురళీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అలాగే కోడూరు గ్రామం నుండి తెలుగు యువత నాయకులు గుడిపూడి శంకర్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు అత్యధికంగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహానాడు సందర్భంగా బొర్రా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ ముద్రించిన మహానాడు 2026 పుస్తకాలను కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ డిజిటల్ మహానాడు సందర్భంగా బొర్రా అశోక్ కుమార్ అందరి నాయకులు ఫోటోలతో రంగు రంగు పేక్సీలను ఏర్పాటు చేశారు. అలాగే మహానాడుకు వచ్చిన కార్యకర్తలకు,నాయకులకు భోజన వసతులు ఏర్పాటు చేయించి చల్లని మజ్జిగ, తాగు నీటిని కార్యకర్తలకు అందించారు. మొదటిరోజు డిజిటల్ మహానాడు కవులూరులో విజయవంతంగా జరిగింది.

# చాగలమర్రిలో ఘనంగా 'డిజిటల్ మహానాడు'









**టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం........**

**చాగలమర్రి , మే 27( ప్రజాజ్యోతి న్యూస్) ;** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'డిజిటల్ మహానాడు' కార్యక్రమం నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో చక్రపాణి థియేటర్ లో ప్రొజెక్టర్ తో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి. రామారావు ఆశయాలకు అనుగుణంగా, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ భాష మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపు, చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహించడం జరిగిందన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న ఈ మహానాడు కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఈ కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ భాష , పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , చాగలమర్రి టౌన్ అధ్యక్షుడు అలాంస గారి మౌలాలి , టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముల్లా అజీమ్ , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , పేరెంట్స్ కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ ,తెలుగు యువత నాయకులు మద్దూరు మాబూలాల్ , కొలిమి హుస్సేన్ వల్లి , కొలిమి షరీఫ్ , సర్తాజ్ నవాజ్ , సయ్యద్ బషీర్ , కె ఆర్ కె రవి , గఫ్ఫార్ , రియాజ్ , యంఎస్ ఖాజా రసూల్ , అబ్దుల్ ఖాదర్ , బోగిరి గాంధి , రాజేష్ , స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూనవరంలో ఘనంగా తెలుగుదేశం 'మహానాడు'





**ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**

**కూనవరం, మే 27 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మహానాడు' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము, పొడియం అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఎస్కే రసూల్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నందమూరి తారకరామారావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ కమిటీల బాధ్యులు, గ్రామ కమిటీ నాయకులు, బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, సీనియర్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చాగలమర్రిలో ఘనంగా డిజిటల్ మహానాడు 2026 వేడుకలు- పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

**సల్లా నాగరాజు ఆధ్వర్యములో బైక్ ర్యాలీ నిర్వహించిన టీడీపీ అభిమానులు ............**






**చాగలమర్రి , మే 27(ప్రజాజ్యోతి):** ఆళ్ళగడ్డ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మహానాడు డిజిటల్ కార్యక్రమాన్ని సల్లా నాగరాజు ఆధ్వర్యములో బైక్ ర్యాలీ నిర్వహించి పె ద్ద ఎత్తున చాగలమర్రి మండల కేంద్రంలో చక్రపాణి థియేటర్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు హాజరయ్యారు.సల్లా నాగరాజు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరావతిలో జరుగుతున్న డిజిటల్ మహానాడును స్థానికంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ తో పాటు ఇతర ముఖ్య నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ భాష , టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , చాగలమర్రి టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , బిసి సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ , దూదేకుల సంఘం అధ్యక్షుడు టైలర్ భాష , ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు , మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్ , కలాం బీడి అధినేత బషీర్ , నగల్లపాడు దస్తగిరి, బోగిరి గాంధి ఇటికల చంద్రమోహన్ , సురేంద్ర , మండల నాయకులు, గ్రామ కమిటీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలోనిర్వహించిన ప్రజావాణికార్యక్రమానికి అపూర్వస్పందన

**వందలాదిమంది గిరిజనులు తరలివచ్చి వివిధ సమస్యలపై ఫిర్యాదు.**

**గిరిజన ప్రాంత చరిత్రలో ఒక జిల్లా కలెక్టర్ కార్యక్రమం నిర్వహించడం మరుపురాని చరిత్ర.**



**అనంతగిరి మండలం. మే 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** ప్రజా సమస్యల పరిష్కరించడమే ధ్యేయంగా భావించి నిత్యం గిరిజన ప్రజల కోసం ఆలోచిస్తున్నా ఏకైక కలెక్టర్ అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిశాంతి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతగిరి మండల ప్రజలు వందలాదిగా తరలివచ్చి గ్రామాలలో సంవత్సరాల తరబడి నెలకొన్న రహదారులు. మంచినీటి గృహాలు. విద్యుత్ వంటి మొదలగు అనేక సమస్యలు పరిష్కారం కోరుతూ కలెక్టర్ నిశాంతికి రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. ప్రతి ఒక్క ఫిర్యాదును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార మార్గం చూపాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఎంతో మంది కలెక్టర్లు గిరిజన ప్రాంతాల్లో పర్యటించారు తప్ప పరిష్కార వేదిక అనేది నిర్వహించలేదని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ నిశాంతి గిరిజన ప్రాంత ప్రజల అవసరాలు బాధలను దృష్టిలో పెట్టుకొని ప్రతి మండల కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని చూపిన చొరవ అద్భుతమని ఇందులో భాగంగా అనంతగిరి మండలంలో కార్యక్రమం నిర్వహించి నేరుగా ఫిర్యాదులు స్వీకరించడం చాలా సంతోషకరమైన విషయమని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకాలం పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేటప్పుడు సమస్యలపై ఫిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడే వారిని నేడు కలెక్టర్ చర్యలతో మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశం కలిగిందని గిరిజన ప్రజలు చెప్తున్నారు. ఎం.పీలు ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు మండలాల్లో పర్యటించేటప్పుడు ప్రజల సమస్యలపై ఫిర్యాదు చేసేవారు. ప్రజా సమస్యలు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం.పరిష్కారం మార్గం చూపకపోవడం వంటి కారణాలపై ఇసుగు చెందిన ప్రజలు ఈరోజు కోసం ఎదురు చూస్తూ మా సమస్యలు ఎవరు పట్టించుకుంటారు ఎవరు తీరుస్తారు అనే సంక్షోభంలో ఉన్న ప్రజలు నేడు నేరుగా అల్లూరు జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలపై ఫిర్యాదు చేయడం కల్లారాగా చూస్తే ఆశ్చర్యం కాక తప్పదు ఎన్నడు లేని విధంగా జనం తండోపతండాలుగా వచ్చి ప్రతి వ్యక్తి సమస్యలు పై దరఖాస్తులు చేత్తో పట్టుకోవడం చూస్తే ఆశ్చర్యం కలిగింది ప్రజలు ఎంత ఆందోళన ఆవేదనల తో ఉన్నారో అర్థం చేసుకోవాలి. జై భారత్ పార్టీ నాయకుడు చంటి అనేక సమస్యలపై నేరుగా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదులు అందజేశారు. అదేవిధంగా అనంతగిరి. నీటి బోర్ సమస్య అమలాగూడ గ్రామ రహదారి సమస్యలపై తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు రంజిత్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా. డివిజన్. మండల్ స్థాయి అధికారులు ఉన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి





**మహిళలు, యువతకు పోలీసుల కీలక సూచనలు**

**ఎటపాకలో సైబర్ క్రైమ్ -- మహిళల రక్షణపై అవగాహన సదస్సు**

**ఎటపాక, మే 27 (ప్రజాజ్యోతి):** నేటి ఆధునిక సమాజంలో సాంకేతికత విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మహిళలు, యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని పాడేరు సైబర్ సెల్ సీఐ రమణ, పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన ఎటపాకలోని వై.టి.సి సెంటర్‌లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో "సైబర్ క్రైమ్ మరియు మహిళల రక్షణ" అంశంపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు..ఈ సందర్భంగా సీఐ రమణ మాట్లాడుతూ.. అమాయకులను లక్ష్యంగా చేసుకుని సైబర్ కేటుగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులు ఎన్నడూ ఫోన్ చేసి ఓటీపీలు, పిన్ నంబర్లు అడగరని, లాటరీలు లేదా బహుమతుల పేరిట వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అలాగే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, తద్వారా కోల్పోయిన నగదును రికవరీ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. అనంతరం సీఐ ఎం. కన్నపరాజు మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అనేక చట్టాలు, ప్రత్యేక యాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులను ఆశ్రయించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రతి మహిళ తన స్మార్ట్‌ఫోన్‌లో 'దిశా' వంటి అత్యవసర రక్షణ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, విపత్కర పరిస్థితుల్లో అవి రక్షణ కవచంలా పనిచేస్తాయని తెలిపారు. చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడమే ఇటువంటి మోసాలకు అడ్డుకట్ట వేసే ప్రధాన మార్గమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, వై.టి.సి సెంటర్ ప్రతినిధులు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ పథకం కింద 3వ బ్యాచ్ స్మార్ట్ కిచెన్ శిక్షణ ముగింపు





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మే 27** కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద వంటవారు, సహాయకులు మరియు కిచెన్ మేనేజర్లకు "స్మార్ట్ కిచెన్ మేనేజ్‌మెంట్" పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఈ నెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డా. యస్. ప్రశాంతి, శాస్త్రవేత్త (సామాజిక విజ్ఞానం) సమన్వయం చేయగా, వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 26 మంది వంట సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం మొదటి రోజు వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత, వంటకు ముందు ముడి పదార్థాల శుభ్రపరిచే విధానాలు మరియు పోషక విలువలు కోల్పోకుండా కూరగాయలను కట్ చేసే శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అదనంగా ముడి పదార్థాల శుభ్రపరిచే విధానం మరియు కూరగాయల కటింగ్‌పై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. రెండవ రోజు వెజిటేబుల్ రైస్, బెల్లం పొంగలి, వేరుశెనగ పచ్చడి, కందిపప్పు చారు మరియు చింతపండు పులిహోర తయారీపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. అలాగే వంటగదుల్లో నిల్వ విధానాలు, పురుగుల నివారణ చర్యలు, నాణ్యమైన ధాన్యాలు, పప్పులు, కూరగాయలు మరియు పండ్ల కొనుగోలు విధానాలపై సాంకేతిక తరగతులు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు సమతుల ఆహారం అందించే విధానం, మధ్యాహ్న భోజన మెనూ ప్రణాళిక, అలాగే కొనుగోలు మరియు వంటకు ముందు పాడైపోయిన గుడ్లను గుర్తించే పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్నవారు చింతకొమ్మదిన్నె స్మార్ట్ కిచెన్‌ను సందర్శించి, అక్కడ అమలవుతున్న పరిశుభ్రతా ప్రమాణాలు మరియు శాస్త్రీయ వంట విధానాలను పరిశీలించారు. మూడవ రోజు వెజిటేబుల్ సాంబార్, ఎగ్ కర్రీ మరియు వెజిటేబుల్ కర్రీ తయారీపై శిక్షణ నిర్వహించారు. వంటగదుల్లో సరైన నిల్వ విధానాలు మరియు పురుగుల నివారణ చర్యలపై డా. వి. శిల్పకళ, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ సాంకేతిక అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.శిక్షణ ముగింపు కార్యక్రమం ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరులో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఎన్. కృష్ణప్రియ (ఏరువాక కేంద్రం) మాట్లాడుతూ, పిల్లలకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించడంలో వంట సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ వంట ప్రక్రియలో అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డా. యస్. ప్రశాంతి మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా వంట సిబ్బందిలో పరిశుభ్రత, పోషకాహారం మరియు సమర్థవంతమైన వంట నిర్వహణపై అవగాహన పెరిగిందని తెలిపారు. శిక్షణ అనంతరం కూడా వంటగదిలో పరిశుభ్రతా నియమాలు మరియు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి, కుమారి యం. జంభావి (పరిశోధన సహాయకురాలు, నాబార్డ్ (ప్రాజెక్ట్) పాల్గొన్నారు. అలాగే సుమారు 26 మంది వంటవారు, సహాయకులు మరియు కిచెన్ మేనేజర్లు శిక్షణలో పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాల లో మొదటి రోజు 12

-క్లస్టర్లలో ఎమ్మెల్యే ఎంజీఆర్

ఆధ్వర్యంలో ఘనంగా వర్చువల్ హైబ్రిడ్ మహానాడు.

పాతపట్నం మండలం



క్లస్టర్ -1



క్లస్టర్ -2

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్** పాతపట్నం నియోజకవర్గం పరిధిలో 12 క్లస్టర్లకు సుమారు 8000 వేలు మందికి భోజనాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ స్త్రీ శక్తి టీంతో మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ కట్టుబాటును మరోసారి చాటింది - ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రతి మండలంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు గారి పిలుపు మేరకు, పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఈరోజు వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాలు నియోజకవర్గంలోని ఐదు మండలాల 12-క్లస్టర్లలో ఘనంగా నిర్వహించబడ్డాయి. క్లస్టర్ 2 లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు అలాగే ఉదయం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మహానాడు హైబ్రిడ్ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ప్రసంగాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం వంటి అంశాలపై చంద్రబాబు గారు చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సహకారంతో ఐదు మండలాల్లో మహానాడు కార్యక్రమాలకు హాజరైన సుమారు 8,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులకు ప్రత్యేకంగా మధ్యాహ్న భోజన ఏర్పాట్లు నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు కలిసి భోజనాలు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయడం పట్ల ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండల అధ్యక్షులు, 12 క్లస్టర్ల, యూనిట్, బూత్, ఇన్చార్జిలు, మరియు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతగిరిలో పారిశుధ్య కార్మికులకు సూచనలు.సలహాలు అందించిన అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి.



**అనంతగిరి మండలం. మే 27. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కార్యక్రమం అనంతరం అనంతగిరి గ్రామంలో జరిగిన పారిశుధ్య పనులు పరిశీలించి కార్మికులకు పరిశుభ్రతపై తమ సూచనలు.సలహాలు అందించారు. కలెక్టర్ వెంట అనంతగిరి పంచాయతీ కార్యదర్శి దేవా. సంబంధిత అధికారులు ఉన్నారు.

## అనంతగిరి ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రంజిత్.



**అనంతగిరి మండలం. మే 27.** ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అనంతగిరి గ్రామ పంచాయతీ పరిధి గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఫిర్యాదు రూపంలో కలెక్టర్ ను కలిసి అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు విన్నవించారు.

# వేడంగి లో ఉత్సాహం గా జరిగిన డిజిటల్ మహానాడు






**పాలకొల్లు ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం.మే 27.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలో పోడూరు మండలం లోని ఎనిమిది గ్రామాలకు కలిపి వేడంగి లో బుధవారం డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం పసుపుమయంతో నిండి టీడీపీ నాయకులు సాధికారమిత్రలు సేవ మిత్రుల సందడిగా ఉత్సాహంగా జరిగింది. మహానాడు ప్రారంభ కార్యక్రమంలో . ట్రాక్టర్ ఇన్చార్జి ప్లాస్టర్ ఇన్చార్జి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఆవిష్కరించగా వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పి రామభద్రరాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని సూర్యనారాయణ రాజు కార్యకర్తలకు వివరించారు. అనంతరం డిజిటల్ స్క్రీన్ లో మహానాడును ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు, మహిళా నాయకురాళ్ల అనుభవాలు నాయకులను కార్యకర్తలను ఆకట్టుకున్నాయి. డిజిటల్ మహానాడుకు హాజరయిన వారందరికీ రెండు సార్లు టిఫిన్స్ భోజనాలు ఏర్పాటు చేశారు. టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు మండల కమిటీ నాయకులు జిన్నూరు, మట్టపర్రు పెనుమదం వద్దిపర్రు రావిపాడు కొమ్ముచిక్కాల వేడంగి అప్పనచెర్వు గ్రామాల టీడీపీ గ్రామ కమిటీ నాయకులు, సాధికార, సేవా మిత్రలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఎటపాక సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వినతి





**జనసేన సాధక్ సమావేశానికి మండల నాయకుల హాజరు**

**ఎటపాక, మే 27 (ప్రజాజ్యోతి):** రాజమండ్రిలోని ప్రముఖ షెల్టన్ హోటల్‌లో మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జనసేన పార్టీ సాధక్ సమావేశానికి ఎటపాక మండల జనసేన నాయకులు హాజరయ్యారు. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎటపాక మండలం నుంచి ముగ్గురు సాధక్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎటపాక ప్రాంతం ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు సమర్పించారు. నాయకులు ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు వెనుక జలాల ప్రభావంతో ఎటపాక మండలం మొత్తం ముంపు ముప్పును ఎదుర్కొంటోందని వివరించారు. మండలాన్ని పూర్తిగా 41.5 కాంటూర్ పరిధిలోకి చేర్చి, బాధితులందరికీ తక్షణమే పునరావాస, పునర్నిర్మాణ పరిహార ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. అలాగే ఎటపాక నుంచి కన్నాయిగూడెం వరకు ఉన్న 7.5 కిలోమీటర్ల ప్రధాన రహదారిని పునర్నిర్మించాలని, మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు..ఎటపాక సమస్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పోలవరం ముంపు బాధితులకు న్యాయం చేస్తామని, స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారాసు గంగాధర్, ఉపాధ్యక్షులు గోవింద్ వెంకట్, మండల యువజన అధ్యక్షుడు కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా డిజిటల్ విధానంలో మహానాడు కార్యక్రమం






- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు**
- **చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం**
- **ఆయన వల్లనే నేడు మళ్లీ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంది : ఎమ్మెల్యే**
- **ప్రజల కష్టాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం**
- **ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : చైర్మన్ ఎరుబోతు రమణారావు**

**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఏపెనమలూరు నియోజకవర్గంలోని లక్ష్మి నరసింహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పోరంకి తెలుగుదేశం పార్టీ క్లస్టర్--5 ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ గారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు గారు పెనమలూరు నియోజకవర్గం అబ్జర్వర్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాత ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడని ,ఆయన వల్లనే నేడు రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి విఘ్నేశ్వర చౌదరి , కో ఇంచార్జి చేనుపాటి శ్రీనివాస్ రావు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లస్టర్-7 ఇంచార్జి వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా డిజిటల్ మహానాడు ప్రత్యక్ష ప్రసారం

**--లైవ్ తిలకించిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,నియోజకవర్గ పరిశీలికురాలు విజయలక్ష్మి**

**కాకినాడ జిల్లా మే 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. 7వ క్లస్టర్ ఇంచార్జ్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో అన్నవరం కేకే ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,నియోజకవర్గ పరిశీలకురాలు పి విజయలక్ష్మి హాజరై టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. అలాగే కార్యక్రమానికి శంఖవరం క్లస్టర్ నుంచి నుంచి బూత్ కన్వీనర్లు కో,కన్వీనర్లు,భారీగా కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ తమ నాయకుడు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు లక్ష్యంగా డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగు దేశమేనని, పేదవానికి కూడు,గూడు,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాబు



కృష్ణమూర్తి,సాదనాల లక్ష్మీ బాబు,కంచిబోయిన శ్రీను,కేళంగి జన,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ లో ఘనంగా టిడిపి మహానాడు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 27 (ప్రజా జ్యోతి)** వీటిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమం ఈసారి వర్చువల్ విధానంలో జరిపించడం జరిగిందని ఇందులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లో డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లో మొత్తం 12 క్లస్టర్లలో ఈ మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నెల్లూరు రోడ్డులోని స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ లో రెండు ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అదేవిధంగా మైదుకూరు రోడ్డు లోని చెన్నంపల్లి వద్ద, సిద్ధవటం రోడ్ లోని విద్యానగర్ వద్ద మరియు బొజ్జి రెడ్డి కళ్యాణ మండపంలో పెద్ద ఎత్తున ఆయా క్లస్టర్ ఇన్చార్జిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత టిడిపి జెండాను ఆవిష్కరించి అనంతరం టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలు ప్రజల నడుమ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ల పిలుపు మేరకు పెద్దపెద్ద ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి మహా నాయకుల ప్రసంగాలను లైవ్ ప్రసారం చేయడం జరిగిందన్నారు. టిడిపి పార్టీ స్థాపించి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని. ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.. ఐక్యమత్యంతో పసుపు సైనికులంతా కృషిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్లలో ఉత్సాహంగా డిజిటల్ మహానాడు కార్యక్రమాలు

**పలుచోట్ల పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల మే 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమాలు బాపట్ల నియోజకవర్గంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాలలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. స్థానిక వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి డిజిటల్ మహానాడు కార్యక్రమాలను ప్రారంభించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకత్వం ఇచ్చిన సందేశాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఇక నియోజకవర్గంలోని ముత్తాయపాలెం లోటస్ పాండ్ రిసార్ట్, బాపట్ల కాపు కళ్యాణ మండపం, అప్పికట్ల శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం తదితర కేంద్రాలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావుతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై కార్యక్రమాలను పరిశీలించారు. డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలు పార్టీ శ్రేణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తల్లో సమన్వయం పెరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాల్లో వివిధ మండలాల నాయకులు, యువత, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లస్టర్-3 ఇంచార్జి బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో మహానాడు వర్చువల్ సమావేశాలు

**-- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,జ్యోతుల నవీన్,మీసాల రాజు**



**కాకినాడ జిల్లా మే 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల మేరకు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో పట్టణ టీడీపీ అధ్యక్షులు మూది నారాయణ స్వామి,క్లస్టర్–3 ఇంచార్జి బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశాలకు ఎమ్మెల్సీ కరణం పద్మ శ్రీ,జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,మీసాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, దివంగత నేత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ “కూడు, గూడు, గుడ్డ” నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ఆ సిద్ధాంతాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్యకర్తల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నాడ వీరబాబు,వాగు రాజేష్,మామిడి లలిత,ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ,రాయుడు చినా , రాతిక్రింది సతీష్,పతివాడ అఖిలేష్,కిలారి రామచంద్రరావు, జిత్తుక శ్రీను,శంఖాని బాబ్జి,కరోతి గాంధీ,బుర్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 27 (ప్రజాజ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి గారు మహానాడు కార్యక్రమం సందర్భంగా తమ నివాసంలో పార్టీ జెండాను ఎగురవేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహానాడు కార్యక్రమాన్ని తమ నివాసంలో టీవీ ద్వారా వీక్షిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళా శక్తికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించడం, మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. బీసీల సంక్షేమం, దళితుల అభ్యున్నతి కోసం పలు పథకాలను తీసుకొస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపుతోందని తెలిపారు. ఉద్యోగ కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ గారు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు

**--ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,జ్యోతుల నవీన్**



**కాకినాడ జిల్లా మే 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎన్ కన్వెన్షన్ హాల్లో హైబ్రిడ్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు.మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు మరియు ఎంపీపీ,క్లస్టర్-1 ఇంచార్జి గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు,దివంగత వరుపుల రాజా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తదుపరి మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ కమిటీ కన్వీనర్లు,కో-కన్వీనర్లు,తెలుగు దేశం పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,అభిమానులు కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో "కూడు,గూడు,గుడ్డ" నినాదంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.అదే ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమర్ధవంతంగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు.యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని,కార్యకర్తల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 ఇంచార్జి ధనేకుల భద్రరావు,కో కన్వీనర్లు బస్సా మహాలక్ష్మి ప్రసాద్,కోరుకొండ నూకరాజు,మండల తెలుగు యువత పెంటకోట శ్రీధర్,నాయకులు సూతి బూరయ్య,పసల సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ సూర్య ప్రకాష్,బుద్ధ ఈశ్వరరావు,కొప్పుల బాబ్జి,సూతి వీర ప్రభాకర్,మైరాల కనకారావు,జిగటాపు సూరిబాబు,అరక రాజు,నూకతాటి ఈశ్వరుడు పాల్గొన్నార.

## రామాపురంలో ఘనంగా మహానాడు



**రామాపురం మే 27 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు మండల టిడిపి ఇన్చార్జ్ గాలివీటి సురేందర్ రెడ్డి మరియు టిడిపిమండల క్లస్టర్ ఇంచార్జ్ వినోద్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతనఈరోజు జరిగినటువంటి మహానాడు. కార్యక్రమానికి మండలంలోని 13 గ్రామాల నుండి టిడిపి కార్యకర్తలు మరియు బూత్ ఇన్చార్జులు పార్టీ నాయకులుగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు మహానాడుకు వచ్చినటువంటి వారికి త్రాగునీటి సౌకర్యం భోజన సౌకర్యం కల్పించారు. మండలంలో టిడిపి బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు

## కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలతో అధికారుల్లో అప్రమత్తత

**ఓటర్ల జాబితా సవరణ నుంచి**
**సూర్యలంక పనుల వరకూ వేగం పెంచాలని ఆదేశం**




**బాపట్ల మే 27 (జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్వాసుదేవ, ఐఏఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితా సవరణ, సెన్సస్ సర్వే, మున్సిపల్ అభివృద్ధి పనులు, సూర్యలంక టూరిజం ప్రాజెక్టుల పురోగతిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, నిర్దేశిత గడువులో పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు.బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పాత ఓటర్ల జాబితాలోని వివరాలను తాజా జాబితాతో సరిపోల్చి ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని బీఎల్‌వోలు, వీఆర్‌వోలకు సూచించారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమన్వయంతో పని చేసి గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీఆర్‌వోలతో నేరుగా మాట్లాడి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని ఇమ్మడిశెట్టి వారి పాలెం 24వ వార్డులో జరుగుతున్న సెన్సస్ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, తాళం వేసి ఉన్న ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలు కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మే 30లోపు సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు.బాపట్ల టౌన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతం చేసి ఈ నెల 30 నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.కలెక్టరేట్ బ్రిడ్జి సమీపంలో కొనసాగుతున్న వాల్ పెయింటింగ్స్ పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతి మందగించడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి పట్టణ సౌందర్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. సూర్యలంక తుఫాన్ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న టూరిజం కార్యాలయం, వైద్య అత్యవసర కేంద్రం పనుల పురోగతిపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అవసరమైన పరికరాలు వెంటనే ఏర్పాటు చేసి ఈ నెల 30న ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో గ్లోరియ, తహసీల్దార్ సలీమా, మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద్ పాల్, పంచాయతీరాజ్ ఈఈ రాజన్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పండుగలా మహానాడు కార్యక్రమం

**- పెనమలూరు లో కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలపై దిశానిర్దేశం**
**- ముఖ్య అతిథుగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజకవర్గంలో డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం సందడిగా జరిగింది. కానూరు కళ్యాణ మండపం నందు క్లస్టర్ -1 , కుబేర అపార్ట్మెంట్స్ క్లస్టర్ -4 , కెకె.ఆర్ ఫంక్షన్ హాల్ క్లస్టర్ -6 ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కార్యకర్తలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు కార్యకర్తలను ఆకట్టుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన ఈ మహానాడు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లలోనే రాష్ట్రంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం , రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్తాయి నుండి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ సిద్ధాంతాలు ,ఆశయాలు ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని , పార్టీ నాయకులు , కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ క్లస్టర్లకు సంబంధించిన క్లస్టర్ ఇంచార్జి లు వెలగపూడి శంకర్ బాబు ,ధనకోటేశ్వరావు మరుపూడి ,తుమ్మల రామకుమార్ , కో ఇంచార్జి లు షేక్ ఇమామ్,పూర్ణ చంద్రరావు , శ్రీధర్ మొక్కపాటి ,నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎటపాకలో అంగరంగ వైభవంగా 'మహానాడు' వేడుకలు

**పండుగ వాతావరణంలో తరలివచ్చిన పసుపు సైన్యం**
**వర్చువల్ విధానంలో వీక్షించిన కార్యకర్తలు**
**ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన నాయకులు**





**ఎటపాక, మే 27 (ప్రజాజ్యోతి):**తెలుగుదేశం పార్టీకి పండుగ లాంటి వేడుక, కార్యకర్తలందరూ అత్యంత సంతోషంగా జరుపుకునే 'మహానాడు' కార్యక్రమం ఎటపాకలో అంగరంగ వైభవంగా, కోలాహలంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల పరిధిలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా.. బుధవారం అక్షయ ఫంక్షన్ హాల్ లో స్థానిక మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ సూచనలతో.. ఎటపాక క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి.

**ఘనంగా దీప ప్రజ్వలన -- ఎన్టీఆర్‌కు నివాళులు**

కార్యక్రమం ప్రారంభానికి ముందు నాయకులంతా కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.

**ఉత్సాహంగా సాగిన ప్రత్యక్ష ప్రసారం**

మహానాడు మొదటిరోజు పార్టీ నిర్ణయించిన పలు తీర్మానాలను, అధినేతతో పాటు ప్రముఖ నాయకుల ప్రసంగాలను కార్యకర్తలందరూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలందరూ తమ పార్టీ సభ్యత్వ కార్డుల ఆధారంగా ఆన్‌లైన్‌లో అటెండెన్స్ నమోదు చేసుకుని మరీ హాజరయ్యారు.

**తెలుగుదేశం ఒక చరిత్ర: నాయకుల ప్రసంగాలు**

ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, ముప్వా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది ఒక తిరుగులేని చరిత్ర అని కొనియాడారు. తెలుగుజాతి అభ్యున్నతికై, సమాజంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక వికాసం కోసం టీడీపీ చేసిన అద్భుతమైన కృషిని వారు ఈ వేదికపై నుంచి వివరించారు.

**పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజాప్రతినిధులు, శ్రేణులు**

ఈ వైభవ వేడుకలో సీనియర్ నాయకులు ముప్వా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, అన్నవరం పాలకమండలి సభ్యురాలు గోడేటి భగవతి, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, ఎటపాక సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్, తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ చౌదరి, పాటి సంపత్, అమరవరపు రాము పాల్గొన్నారు. వీరితో పాటు కో- క్లస్టర్ ఇంచార్జ్ విజ్జగిరి రవితేజ, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు పెనుబల్లి సాయిబాబు, మాజీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్, సీనియర్ నాయకులు కిలారు వెంకన్న, ఏలూరు వెంకన్న, కడియాల వెంకటేశ్వరరావు, మందలపు రామారావు, పురేటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, ఎంపీటీసీ పాయం దేవి, మాజీ ఎంపీపీ శ్యామల పాల్గొన్నారు. మహిళా విభాగం నుండి తెలుగు మహిళా మండలాధ్యక్షురాలు రూప, శ్రవంతి, యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు, సర్పంచులు మోసం రాజులు, సున్నం వెంకటరమణ, శివరామకృష్ణ, నలజాల మధు, బీసీ సెల్ నాయకులు సురేష్ గౌడ్, ఏపూరి వెంకన్న, ఎస్సీ సెల్ నాయకులు దేగల నరసింహారావు, ఎస్టీ సెల్ నాయకులు బానోత్ అశోక్‌లతో పాటు మండల పరిధిలోని 21 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు, 42 బూత్‌లకు సంబంధించిన కన్వీనర్లు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానాడును విజయవంతం చేశారు.

# కంబదూరు లో ఘనంగా మహానాడు



మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సురేంద్రబాబు










**కంబదూరు మే 27: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని నూతిమడుగు, కంబదూరు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేశ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మండలంలో రెండు చోట్ల మహానాడు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. నూతిమడుగు గ్రామంలో తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పసుపు తమ్ముళ్ల ఉత్సాహ నడుమ మహానాడు సభ విజయవంతంగా సాగింది. అదేవిధంగా మండల కేంద్రం కంబదూరులో భారీ జనసందోహం మధ్య మహానాడు నిర్వహించగా, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమని, అందులో కళ్యాణదుర్గం నియోజకవర్గం మరింత వెనుకబడి ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని, చెరువులకు తాగు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కోటి మందికి పైగా సభ్యత్వాలు నమోదు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగాయని, కానీ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడతల్లో నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన యువ నాయకుడిగా నారా లోకేష్ ఎదుగుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. దేశ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈసారి మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించామని తెలిపారు. కంబదూరు మండల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ముఖ్యంగా కంబదూరు--పేరూరు మధ్య రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. గతంలో బ్లాక్ బోర్డ్ కారణంగా పనులు నిలిచిపోయాయని, ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రధాని మోడీ వద్ద సమస్యను పరిష్కరించడంతో పనులకు మార్గం సుగమమైందన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతానికి గతంలో తాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడినప్పటికీ, ప్రస్తుతం బీటీపీ ప్రాజెక్ట్ అభివృద్ధికి రూ.30 వేల కోట్ల నిధులు మంజూరు కావడం ఈ ప్రాంత ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు ఎడ్యుకేషన్ క్యాలెండర్‌ను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రాబోయే 20 సంవత్సరాలు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ శివన్న, దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మ రాయుడు, మారుతి కార్వెంట్ సురేంద్ర, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మత సామరస్యాన్ని కాపాడాలని

ప్రజలకు ఎస్పీ ఉమామహేశ్వర్ పిలుపు



**బాపట్ల మే 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవభావంతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. పండుగ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన డ్రోన్ల ద్వారా నిఘాను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల వివిధ మతాల పెద్దలు, స్థానిక ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి శాంతి, సామరస్య పరిరక్షణపై చర్చించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికల ద్వారా వదంతులు లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భారతదేశం భిన్న మతాలు, భిన్న సంస్కృతుల సమాహారమని, ప్రతి ఒక్కరూ పరస్పర మనోభావాలను గౌరవించడం ద్వారానే సామాజిక ఐక్యత బలోపేతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా 112 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## హాలహర్విలో ఘనంగా మినీ మహానాడు కార్యక్రమం

రైతు ,యువత ,మహిళ

సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం




**హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి న్యూస్ మే, 27:-** హాలహర్వి మండలంలోని బుధవారం ఎస్ జె యు పి పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహానాడు పండుగ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల క్లస్టర్, మండల కన్వీనర్, నాయకులు ,కార్యకర్తలు బూత్ కమిటీ వారితో పాటు ముఖ్యఅతిథిగా ఆలూరు తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ ఆదినారాయణ, ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మినీ మహానాడు పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పసుపు పండుగ ఘనంగా మే నెల 27 ,28 , 29 తేదీల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం డిజిటల్ స్క్రీన్లపై 'మహానాడు' సందడి ఇంధన పొదుపును ప్రోత్సహించడంలో భాగంగా, ఈసారి మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అధినేత ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్లస్టర్ - 3 సంబంధించి భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు అని అన్నారు. ముఖ్యంగా మహిళలకు చట్టాలు తీసుకుని రావడం, మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళలను శక్తివంతులుగా తయారు చేయడం సీఎం చంద్రబాబు ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ శ్రీధర్, మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రకాష్ టిడిపి మాజీ మండల కన్వీనర్ సుధాకర్, ఆలూరు మార్కెట్ యార్డ్ నెంబర్ బండారు మారుతి టిడిపి సీనియర్ నాయకులు రమేష్, కృష్ణం నాయుడు, హాలహర్వి మల్లికార్జున ,కమలాకర్, బోగట్టి పచ్చారపల్లి జనార్ధన గ్రామ కమిటీ అధ్యక్షుడు పరుశురాం, టిడిపి నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఎస్పీ పుట్టినరోజు వేడుకలు



**బాపట్ల మే 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తన జన్మదిన వేడుకలను చీరాల పట్టణంలోని కోటయ్య వృద్ధుల ఆశ్రమం లో అత్యంత ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమాన్ని సందర్శించిన ఆయన అక్కడి ఆశ్రమవాసులతో కలిసి కేక్ కట్ చేసి ప్రత్యేకంగా గడిపారు. ఆశ్రమ నివాసులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ, అనంతరం వారి కోసం సిద్ధం చేసిన భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఒక ఉన్నతాధికారి తమ మధ్యకు వచ్చి ప్రేమగా మాట్లాడటంతో ఆశ్రమవాసులు ఆనందం వ్యక్తం చేశారు. దఆశ్రమంలో గడిపిన ప్రతి క్షణం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎస్పీ పేర్కొన్నట్లు సమాచారం. సమాజంలో నిరాదరణకు గురైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్, సీఐలు, నిర్వాహకులు పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ పొందుతున్న

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రైవేట్ ఆసుపత్రి కి ఏ మాత్రం తీసిపోకుండా



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రాంతీయంగా మంచి గుర్తింపు పొందుతోంది. ప్రైవేటు ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా వైద్యం అందిస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. వద్దిరాల గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన అనేక గ్రామాల ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నారు. డాక్టర్ సావిత్, డాక్టర్ ప్రణీత్ కుమార్ ,వారి సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సేవలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తున్నారు. కడప జిల్లాతో పాటు నంద్యాల జిల్లాకు చెందిన ప్రజలు కూడా ఈ ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం పొందుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సావిత్ మాట్లాడుతూ, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఆరోగ్య విషయంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలను అవసరం లేకుండా బయటకు పంపవద్దని, ఆహార విషయంలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారంపై దోమలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. అలాగే రాత్రి సమయంలో దోమతెరలు ఉపయోగించాలని, వ్యాధులు రాకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ సావిత్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందిస్తూ వద్దిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతీయ ప్రజల ఆదరణ పొందుతోంది.

## మహానాడు తో కార్యకర్తలలో నూతనోత్సాహం

- పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం
- నాయకులు ,కార్యకర్తల ఐక్యతే పార్టీకి అసలైన బలం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు
- దూరదృష్టి గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు
- ఆయన నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి : ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** రణస్థలం మండల కేంద్రంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , మాజీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు డిజిటల్ విధానంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన మహానాయకుడు నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పాలనను అందజే స్తున్నారన్నారు. పార్టీకి నాయకులు ,కార్యకర్తలే అసలైన బలం అని ,పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకుడని ఆయన పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్త పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అబ్జర్వర్ వి బాబూరావు ,మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామల రావు ,ఉపాధ్యక్షులు కనకారావు , సూర్యనారాయణ ,క్లస్టర్ ఇంచార్జి శ్రీను , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# దువ్వూరులో... మహా పసుపు పండుగ



**దువ్వూరు,మే27 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలో క్లస్టర్ -1 ఇంచార్జ్ కారపు రెడ్డి సంజీవ రెడ్డి మరియు క్లస్టర్ -2 ఇంచార్జ్ ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం మహానాడు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దువ్వూరు మండల కేంద్రంలోని బండి వారి కళ్యాణ మండపం లో మరియు మాచన పల్లె గ్రామంలో మహానాడు కార్యక్రమంకు డిజిటల్ తెరలను ఏర్పాటు చేశారు. ముందుగా తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్‌కి నివాళులు అర్పించారు. మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో పాల్గొని మండల వ్యాప్తంగా క్లస్టర్లుగా విభజించి వేరువేరుగా డిజిటల్ తెరలను ఏర్పాటు చేశారు. విజయవాడ లో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని టిడిపి నేతలు కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు తెదేపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పసుపు జెండాలతో కళకళలాడిన పర్చూరు మహానాడు వేడుకలు



**పర్చూరు మే 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సందడి చేశారు. పసుపు జెండాలు, పార్టీ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాలు కళకళలాడాయి. మార్టూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టారు. మహానాడు కార్యక్రమాలను ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా వీక్షించిన కార్యకర్తలు పార్టీ నిర్ణయాలకు మద్దతుగా నినాదాలు చేశారు. మార్టూరు, పర్చూరు, యద్దనపూడి, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం, పెద్దగంజాం, నూతలపాడు ప్రాంతాల్లో పార్టీ కార్యాలయాలు కార్యకర్తల రాకతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సామాన్య వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిందన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ దిశను చంద్రబాబు నాయుడు అభివృద్ధితో ముందుకు తీసుకెళు న్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పనిచేయాలని సూచించారు. మహానాడు వేడుకలకు హాజరైన కార్యకర్తలకు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయగా మహిళలు, యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గుంతకల్లులో డిజిటల్ మహానాడు జాతర





**గుంతకల్లు మే 27 (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిన నాటి నుండి ఏటా మే 27,28 తేదీల్లో నిర్వహించే మహానాడు కు తెలుగు రాజకీయాల్లో ఒక ప్రత్యేక చరిత్ర భావోద్వేగ బంధం ఉన్నాయి అయితే ఇప్పుడు నిర్వహిస్తున్న మహానాడు గత నాలుగు దశాబ్దాల సంప్రదాయానికి సరికొత్త ఐటి అందులతో డిజిటల్ మోడల్ లో మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం 2026 డిజిటల్ మహానాడు సందర్భంగా ముందుగా నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మరియు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరి బాబు పాల్గొన్నారు.డిజిటల్ మహానాడు 2026 కార్యక్రమం లో భాగంగా తొలి రోజు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించినారు. అనంతరం గుంతకల్ క్లస్టర్-2 పరిధి వాసవి థియేటర్లో భారీ ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించిన లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పసుపు పండగలో భాగమైన ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం లక్ష్యంనీ అన్నారు. కేవలం 30 రోజుల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎంపికై 50వేల వైసిపి మెజారిటీని తొక్కి గెలుపొంద డం అనేది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బలంనీ అన్నారు. గుంతకల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి ఉన్న బలానికి నిదర్శనంనీ పార్టీ శ్రేణుల్లో విశేష ఉత్సాహం నెలకొని, మహానాడు వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయినీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, కో క్లస్టర్ తలారి వస్తానప్ప, గుంతకల్ పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్,23వ ఇన్చార్జి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కృపాకర్, గంగానగర్ రఘు, గుజ రిఖ జా,మాజీ కౌన్సి లర్ అరుణ, రా మన్న చౌదరి, పాల మల్లికార్జున, జింకల జగన్నాథ్, చికెన్ జగన్, నగరడోణ రవికుమార్,నగరడోణ. వీరేష్ కూటమి నాయకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివేకానంద కాలనీలో క్లీన్ స్వీప్
## పారిశుద్ధ్యంపై బాపట్ల మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి



**బాపట్ల మే 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని 23వ వార్డు వివేకానంద కాలనీలో బుధవారం క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ప్రత్యేకాధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆధ్వర్యం లో, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సూచనల తో కమిషనర్ జి. రఘునాథ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీలోని ప్రధాన రహదారులు, డ్రైనేజీలు శుభ్రపరిచే పనులతో పాటు ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ముళ్లపొదలు, వ్యర్థాలను ప్రత్యేక సిబ్బందితో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.పట్టణ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. పరిశుభ్రమైన బాపట్ల కోసం ప్రతి కాలనీలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా, కాలనీ సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రవి హైబ్రిడ్ సీడ్స్ వారి రైతు క్షేత్ర స్థాయి సందర్శన



**రామాపురం మే 27 ప్రజా జ్యోతి** రామాపురం మండలం పొత్తు కూరుపల్లె నందు రైతు రఘు రామిరెడ్డి సాగు చేసిన రవి హైబ్రిడ్ సీడ్స్ వారి దోస మరియు ఖర్బుజ పంటలను కంపెనీ యజమాని రవి గారు మరియు హర్ష గారు, రైతులు సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా రవి సీడ్స్ యండి మాట్లాడుతూ భవిష్యత్తులో రైతుల అవసరాలకు తగ్గట్లుగా ఇప్పుడు ఉన్న హైబ్రిడ్ వంగడాలకు తోడు మరిన్ని హైబ్రిడ్ వంగడాలను ఉత్పత్తి చేసి రైతు అభివృద్ధి కి తోడ్పడుతామని వివరించారు. రైతు రఘు రామిరెడ్డి మాడ్లాడుతూ, రవి హైబ్రిడ్ సీడ్స్ వారి దోస మరియు ఖర్బుజ వంగడాలు ఇంతటి వేసవిలో కూడా తనకు అధిక దిగుబడి నిచ్చాయి అని, చాలా మంచి రకాలు అని పేర్కొన్నారు.

# తెలంగాణలో అకాల వర్షాలు



తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు బీభత్సాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. కన్న బిడ్డలా కాపాడుకున్న పంట అమ్మకం కోసం నిరీక్షిస్తున్న రైతుకు చివరాఖరికి కన్నీరే మిగిలింది. సిద్దిపేట జిల్లాలో అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. మిరుదొడ్డి, తొగుట, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల్లో అర్ధరాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అకాల వర్షం అన్నదాతల గుండెల్లో గుబులు రేపింది. ఆయా మండలాల్లోని ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యపు రాశులు వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. తూకం వేసిన ధాన్యపు సంచులు సైతం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా మార్కెట్ యార్డులు, రహదారులపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ములుగు మండలం బందతిమ్మపూర్ లో భారీ వర్షానికి ధాన్యం, పశుసంపద నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందారు. నర్సాపూర్ నియోజకవర్గం, పాపన్న పేట మండలంలోని కొనుగోలు కేంద్రాలు జలమయమై చెరువులను తలపించాయి. సంగారెడ్డి జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వేల ధాన్యపు బస్తాలు తడిసి ముద్దయ్యాయి. సకాలంలో వడ్లు తూకం వేయకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతులకు తీవ్ర నష్టం**

అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల గుండెల్లో గుబులు పుట్టించింది. చొప్పదండి, రామడుగు, గంగాధర, మానకొండూరు మండలాల్లో వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వచేసిన ధాన్యం తడిసిముద్దైంది. నెల రోజులుగా విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మార్కెట్లో అమ్మకానికి తెచ్చిన మొక్కజొన్న, ధాన్యం తడిచిపోయింది. వర్షానికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి పోసిన మక్కలు, వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కుండపోత వర్షం కురవడంతో వరి ధాన్యం కుప్పల్లోకి నీరు చేరి.. కొంత ధాన్యం కొట్టుకుపోగా, మక్కల బస్తాలు సైతం తడిసిపోయాయి. మార్క్ ఫెడ్ ద్వారా నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా నేటికీ మక్కలను కొనలేదని అందుకే తమకు ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు.

కొనుగోలు కేంద్రాల్లో తడిసిముద్దైన ధాన్యం : కామారెడ్డి జిల్లాలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద అరబెట్టిన ధాన్యం తడిసి ముద్దైంది. మాచారెడ్డి, కామారెడ్డి, బిక్కనూర్, దోమకొండ, బీబీపేట్ మండలాలతోపాటు రాజంపేట, తాడ్వాయి, రామారెడ్డి, సదాశివ నగర్ మండలాల్లో సైతం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కల్లాలో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. హమాలీల కొరత, అధికారుల అలసత్వంతో కాంటా ఆలస్యం కావడంతోనే ధాన్యం తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఉంటే ఇలాంటి నష్టం జరిగేది కాదని వాపోతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మార్కెట్‌లో ఆరబెట్టి సంచుల్లో నింపిన మట్నక్కజొన్న, ధాన్యం తడిసిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షాలు పడుతున్న ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ : రెండు మూడు వారాలుగా కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా ధాన్యం కొనకుండా ఇప్పుడు నష్టాలపాలు చేశారని రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి




**దువ్వూరు,మే27 ( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు మరియు విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా నిర్వహిస్తున్న "బడి పండుగ" కార్యక్రమం బుధవారం జిల్లెల్ల, పెద్ద భాకారపురం గ్రామాలలో ఎంఈఓ రమణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సిఆర్ఎంటి లు పాఠశాలల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని అధికారులు కోరారు. "ప్రతి పిల్లవాడు పాఠశాలకు ప్రతి గ్రామం విద్యాభివృద్ధికి" అనే లక్ష్యంతో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎంఈఓ భాస్కర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు జి.వి.ఎస్.నాగేంద్ర మరియు ఎంఆర్సిటీం స్టాఫ్,విద్యార్థులు, అంగన్వాడీ స్టాఫ్ పాల్గొన్నారు.

## నేడు వైభవంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు......

బక్రీద్ పండగ పురస్కరించుకొని ఈద్గా

టైమింగ్ వివరాలు తెలిపిన ప్రభుత్వ ఖాజి యూనిస్............



**చాగలమర్రి , మే 27( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఈదుల్ అజ్ హా అనగా బక్రీద్ పండుగ ఈనెల 28వ తేదీన గురువారం రోజు జరుపుకోవాలని చాగలమర్రి మండల ప్రజలకు ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద ఖాజి యూనుస్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గురువారం రోజు బక్రీద్ పండగ జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని చాగలమర్రి లోని ఈద్గా యందు ఉదయం 8 గంటలకు ఈద్ నమాజ్ జరుపబడును కావున ప్రతి ఒక్కరూ తమ తమ మసీదుల వద్ద ఉదయం 7 -00 గంటలకు జమా కావలెను జమాత్ రూపాన అనగా సామూహికంగా తక్బిర్ చదువుకుంటూ ప్రశాంతంగా ఈద్గా చేరాలన్నారు. ఇన్షా అల్లా తప్పనిసరిగా ఉదయం 8-00 గంటలకు నమాజ్ కొరకు జమాత్ నిలబడును అని తెలిపారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ,..



**కంబదూరు మే 27: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల ముస్లిం సోదరులకు మరియు టిడిపి ముస్లిం మైనారిటీ కుటుంబ సభ్యులకు ఈద్-ఉల్-అజ్ హా (బక్రీద్) పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్ల సంఘం అధ్యక్షు రఫీ, ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా అల్లాహ్ మీకు మీ కుటుంబ సభ్యులందరికీ అంతా మంచి చేయాలని మీ జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోయి ప్రశాంతమైన జీవితాన్ని అల్లాహ్ అందించాలని కోరుకుంటూ మండల ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలుద.

## కేరళ మాజీ సీఎం విజయన్ ఇంటిపై ఈడి అక్రమ దాడులు ఆపాలి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 27 (ప్రజా జ్యోతి)** కేరళ మాజీ ముఖ్యమంత్రి పి నరయి విజయన్ ఇండ్లపై ఈడి దాడులు చేయటం దుర్మార్గం దారుణమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంకాలం ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... కేంద్ర బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థ గా ఈడి నీ మార్చుకొని రాజకీయ పరిస్థితులపై నిస్కారణంగా దాడులు చేపించి ప్రజల్లో అనుమానాలు రేకిస్తున్నారన్నారు ఇలాంటి చర్యలు గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ పై కూడా చేశారని సుప్రీంకోర్టు నిర్దోషి అని తీర్పు ఇచ్చిందని తెలిపారు కేరళ మాజీ ముఖ్యమంత్రి విజయన్ నివాసాలపై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా బురద చల్లడానికి ఒక పథకం ప్రకారం ఈ డి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరే ట్ ద్వారా దాడులు చేయించడం దారుణం అన్నారు బిజెపి చేతిలో రాజకీయ సాధనంగా ఉన్న ఈ డి సిపిఎం ను అప్రతిష్ట పాలు చేయాలన్న దుర్బుద్ధితో దాడులకు పూనుకున్నది అన్నారు ముఖ్యమంత్రిగా బాధ్యతల నుండి తొలగిన వెంటనే తిరువనంతపురంలో విజయన్ ఇండ్లపై ఈడి దాడి చేయడం కక్షపూరితంగా అప్రజాస్వామికంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈడి సిబిఐ ఎన్ఐఏ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులపై దాడి చేయడం రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడం అలవాటైపోయిందన్నారు కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పది సంవత్సరాల పరిపాలనలో భారతదేశంలోనే నిజాయితీ పరిపాలన అవినీతి లేని పరిపాలన పేదరిక నిర్మూలన నిర్వహించిన కేరళ వామపక్ష ప్రభుత్వం అనేక సర్వే సంస్థలు పత్రికలు దేశంలోనే మొదటి నిజాయితీపరుడు ముఖ్యమంత్రి విజయన్ కొనియాడారు అనేక పత్రికలలో వ్యాసాలు ప్రకటనలు చేశారన్నారు కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు తెలిపారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,